

తిరుపతిలో ఎంతో నేర్చుకున్నా

- బదిలీపై వెళుతున్న కలెక్టర్ ప్రవీణ్ కుమార్
- గనుల శాఖ కమిషనర్‌గా ప్రమోషన్
- ఇంఛార్జి కలెక్టర్‌గా జేసీ ధ్యానచంద్ర

తిరుపతి, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ బదిలీ అయ్యారు. తదుపరి కలెక్టర్ నియమితులయ్యే వరకూ జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర ఇంఛార్జి కలెక్టర్‌గా విధులు నిర్వర్తించనున్నారు.బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఐఏఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా ప్రవీణ్ కుమార్ ప్రాధాన్యత కలిగిన మైన్స్ అండ్ జియాలజీ శాఖకు కమిషనర్ మరియు డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు. అలాగే మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ పోస్టులోనూ పూర్తి అదనపు బాధ్యతలతో నియమితులయ్యారు.గత ఏప్రిల్‌లో ఎన్నికల షెడ్యూలు కూడా విడుదలయ్యాక అప్పటి కలెక్టర్ లక్ష్మీశ పనితీరు పట్ల అసంతృప్తితో ఎన్నికల కమిషన్ ఆయనపై బదిలీ వేటు వేసిన సంగతి తెలిసిందే. అప్పట్లో జిల్లా కలెక్టర్ పోస్టు కోసం సీఎస్ ప్రతిపాదించిన ముగ్గురు అధికారుల్లో ఈసీ ప్రవీణ్ కుమార్ నియామకాన్ని ఆమోదించింది. దీంతో గత ఏప్రిల్ 4న కలెక్టర్‌గా, జిల్లా ఎన్నికల అధికారిగా బాధ్యతలు తీసుకున్న ప్రవీణ్ కుమార్ ఎన్నికల నిర్వహణలో క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నారు. పోలింగ్ రోజు చంద్రగిరి నియోజకవర్గంలో పలు చోట్ల హింసాత్మక ఘటనలు జరిగినా, మరుసటి రోజు స్ట్రాంగ్ రూములున్న పద్మావతీ వర్శిటీ ఆవరణలో చంద్రగిరి టీడీపీ అభ్యర్థిపై భయానక దాడి జరిగినా...కలెక్టర్‌గా ప్రవీణ్‌కుమార్ పనితీరు పట్ల ప్రతిపక్షాల నుంచీ ఎలాంటి ఫిర్యాదులూ, ఆరోపణలు, విమర్శలు రాలేదు. నిష్పాక్షికంగా పనిచేశారన్న అభిప్రాయం ప్రభుత్వ పెద్దల్లో వుండడంతోనే తాజా బదిలీల్లో ఆయనకు కీలకమైన మైన్స్ అండ్ జియాలజీ శాఖ కమిషనర్ మరియు డైరెక్టర్ పోస్టు కేటాయించారు. ఈ సందర్భంగా ఆయన్ను పలకరించగా శ్రీవారు కొలువైన తిరుపతి జిల్లాలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నా అన్నారు.అత్యంత క్లిష్టమైన ఎన్నికల సమయంలో జిల్లాకు వచ్చానని, అయితే ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, మీడియా సహకారంతో సమర్ధవంతంగా ఎన్నికలను నిర్వహించగలిగానన్నారు. గతంలో కీలకమైన వైజాగ్ సహా మూడు జిల్లాల్లో కలెక్టర్‌గా పనిచేసినా తిరుపతిలో ప్రోటోకాల్ విధులు సహా ఎంతో నేర్చుకున్నా అన్నారు. ఈ జిల్లాలో ప్రతి ఐఏఎస్ అధికారీ నేర్చుకోవాల్సింది ఎంతో వుందని భావిస్తున్నానన్నారు. పనిచేసింది రెండున్నర నెలల స్వల్ప సమయమే అయినా కల్మషం లేకుండా ప్రశాంతంగా వుండే ఇక్కడి ప్రజలు అందించిన సహకారం మరవలేనంటూ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



ప్రవీణ్ కుమార్ | ధ్యానచంద్ర

స్వర్ణ టోల్ వే ప్రైవేట్ లిమిటెడ్

రిజిష్టర్ ఆఫీసు : D.No.6-3-1090, 4th ఫ్లోర్, 'సి' బ్లాక్, టి.యస్.ఆర్.టవర్స్, రాజ్‌భవన్‌రోడ్, సోమాజిగూడ హైదరాబాద్-500 082, ఫోన్: 040-23415841, 040-40275507

సూళ్లూరుపేట, బూదనం మరియు వెంకటాచలం వద్ద టోల్ ప్లాజాలకు 01-07-2024 నుండి వర్తించే సవరించబడిన యూజర్ ఫీ (టోల్) ధరలపై బహిరంగ ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యన్.హెచ్-16, సెక్షన్ కి.మీ 54.383 నుండి కి.మీ 165.183 (తడ నుండి నెల్లూరు సెక్షన్) వాడకమునకు గల రుసుము, 01-07-2024 00:00 గంటల నుండి, యన్.హెచ్.ఎ.ఐ. యొక్క ఆమోదమునకు లోబడి, సూళ్లూరుపేట టోల్‌ప్లాజా (కి.మీ. 86, తల్లంపాడు గ్రామం దగ్గర, తిరుపతి జిల్లా) బూదనం టోల్ ప్లాజా (కి.మీ. 124.4, పట్రగుంట గ్రామం దగ్గర, తిరుపతి జిల్లా) & వెంకటాచలం టోల్‌ప్లాజా (కి.మీ. 155.3, వెంకటాచలం గ్రామం దగ్గర, నెల్లూరుజిల్లా)ల వద్ద ఈ క్రింద తెలుపబడిన విధముగా సవరించబడునని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

వాహన కేటగిరి	కారు, ప్యాసింజర్ వ్యాను లేదా జీప్			లైట్ గూడ్స్ వాహనం (ఎల్.జి.వి.)		ట్రక్కు		బస్సు		మొత్తము రూ.లలో ఎర్త్ మూవింగ్ ఎక్విప్‌మెంట్స్, భారీ నిర్మాణ యంత్రాలు, భారీ వాహనాలతో కలిపి, బాయిలర్స్, టర్బయిన్స్, జనరేటర్స్, మొ.వి తరలించే వాహనములు	
ప్లాజా	త్రూ	ఎల్.పి.టి.	ఎల్.సి.టి.	త్రూ	ఎల్.సి.టి.	త్రూ	ఎల్.సి.టి.	త్రూ	ఎల్.సి.టి.	త్రూ	ఎల్.సి.టి.
సూళ్లూరుపేట	75	20	35	130	65	255	130	255	130	550	275
బూదనం	50	15	25	90	45	175	90	175	90	375	190
వెంకటాచలం	35	10	20	65	30	130	65	130	65	275	135

2. పైన తెలిపిన ధరలు 50.80 కి.మీ రోడ్డు పొడవు కలిగిన సూళ్లూరుపేట టోల్‌ప్లాజా, 34.65 కి.మీ. రోడ్డు పొడవు కలిగిన బూదనం టోల్‌ప్లాజా, 25.35 కి.మీ రోడ్డు పొడవు కలిగిన వెంకటాచలం టోల్‌ప్లాజా, మొత్తం రోడ్డు పొడవు 110.80 కి.మీ కొరకు వర్తిస్తాయి.
3. దిగువ రాయితీలు పై టోల్ ప్లాజాల వద్ద లభించును.
   ఎ.లోకల్ పర్సనల్ ట్రాఫిక్ (ఎల్.పి.టి.): నిర్దేశిత కేటగిరీ వాహనం కొరకు వర్తించే ఫీజులో ఇరవై ఐదు శాతం వర్తిస్తుంది.
   బి.లోకల్ కమర్షియల్ ట్రాఫిక్ (ఎల్.సి.టి) : నిర్దేశిత కేటరిగి వాహనం కొరకు వర్తించే ఫీజులో యాభైశాతం వర్తిస్తుంది.
4. రాయితీలు ఇస్తున్న స్కీము కొరకు పైన తెలిపిన టోల్‌ప్లాజాల నందు సంప్రదించగలరు.
5. 28.04.2004న ఫీజు నోటిఫికేషన్ నం.యస్.ఒ.539 (ఇ)లో మినహాయించబడిన వాహనాల జాబితా ఇవ్వబడింది.
6. కన్సెషన్ అగ్రిమెంట్ తేది:27-03-2001 ప్రకారం, కన్సెషన్ వ్యవధి ముగింపు తేది: 26-09-2031.
7. కన్సెషన్ అగ్రిమెంట్‌లోని ఏర్పాటు సవరించిన ధరలకు యన్.హెచ్.ఎ.ఐ. అనుమతించిన లెటరు మరియు గజెట్‌లో ప్రచురించబడిన ఫీజు నోటిఫికేషన్ తేది:28.04.2004 చూచుట కొరకు వెబ్‌సైట్ https://nhaitis.org ని దర్శించగలరు.
8. ఏదైనా విచారణ మరియు / లేదా ఫిర్యాదులు ఇచ్చుట / సలహా కొరకు క్రింది పేరు మరియు చిరునామాలో సంప్రదించవచ్చు.

	కన్సెషనైర్	IC	NHAI యొక్క PIU
ప్రతినిధి పేరు	శ్రీ యం. హరి పాండు రంగ స్వామి	శ్రీ వి.మహేష్	శ్రీ ఎం.కె. చౌదరి
చిరునామా	స్వర్ణ టోల్ వె ప్రైవేట్ లిమిటెడ్	ఆర్వీ అసోసియేట్స్	యన్.హెచ్.ఎ.ఐ.
	కి.మీ 125, యన్.హెచ్-16	మెయింటెనెన్స్ యార్డ్	బైపాస్ రోడ్ జంక్షన్
	బూదనం గ్రామం,	ఒ/ఒ ఎస్.వై.ఎస్.ఇ.ఇన్‌ఫ్రా ప్రై.లి.	పాత జి.యస్.టి.రోడ్
	చిల్లకూరు మండలం	సాయిబాబా గుడి వెనుక, కోవూరు,	వేదాయపాలెం
	తిరుపతి - 524410	నెల్లూరు - 524 137	నెల్లూరు - 524 004
మొబైల్ నెం.లు	7702200287	0862-2271449	0861-2366040

శ్రీవారి అన్నప్రసాదంలో నాణ్యత పెంచండి

తిరుమల, జూన్19(ఆంధ్రజ్యోతి): భక్తులకు మరింత నాణ్యమైన, రుచికరమైన అన్నప్రసాదాలు అందించాలని టీటీడీ ఈవో శ్యామలరావు ఆదేశించారు. టీటీడీ అన్నప్రసాద విభాగ కార్యకలాపాలను బుధవారం ఆయన సమీక్షించారు. గోకులం విశ్రాంతి భవనంలో జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, అధికారులతో కలిసి అన్నప్రసాద విభాగంపై ఈవో సుదీర్ఘంగా సమీక్షించారు. తిరుమలలో వెంగమాంబ అన్నప్రసాద కాంప్లెక్స్, వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లోని అక్షయ కిచెన్, పీఏసీ2తో పాటు ఉద్యోగుల క్యాంటీన్, పద్మావతి అతిథిగృహం సహా తిరుమలలోని అన్నప్రసాదాలు తయారు చేసే ప్రదేశాలపై ఈవో సమీక్షించారు. పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేసి పాంచజన్యం వంటశాలను త్వరగా ప్రారంభించేలా చూడాలన్నారు. సగటున రోజుకు 1.75 లక్షల మంది అన్నప్రసాదాలు స్వీకరిస్తుండగా, తిరుపతిలో 17 వేలు, వారాంతాల్లో తిరుమలలో 1.95 లక్షలు, తిరుపతిలో 19 వేల మంది స్వీకరిస్తున్నట్టు అధికారులు వివరించారు. మజ్జిగలో నాణ్యత పెంచాలని, వంట చేసే ఆవరణను పరిశుభ్రంగా, పొడిగా ఉంచాలని ఈవో సూచించారు. ఆహార పదార్థాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఫుడ్ క్వాలిటీ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు.రద్దీకి అనుగుణంగా సిబ్బందిని పెంచడంతో పాటు డిమాండ్‌కు దీటుగా దశాబ్దాల నాటి యంత్రాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. అన్నప్రసాదం నాణ్యతను పెంచేందుకు ఫుడ్ కన్సల్టెంట్‌ను నియమించడం వంటి అంశాల అమలుపై పక్కా ప్రణాళికతో ముందుకు రావాలని సంబంధిత అధికారులను ఈవో ఆదేశించారు. డిప్యూటీఈవో రాజేంద్ర, క్యాటరింగ్ స్పెషల్ ఆఫీసర్ జీఎల్ఎన్ శాస్త్రి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.


టీటీడీ అధికారులతో సమీక్షిస్తున్న ఈవో శ్యామలరావు



తెప్పలపై సిరులతల్లి సాక్షాత్కారం

తిరుచానూరు, జూన్ 19 : తెప్పోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి మహాలక్ష్మి అలంకరణలో తిరుచానూరు పద్మావతీ దేవి తెప్పలపై విహరించి భక్తులకు అభయ ప్రదానం చేశారు.మధ్యాహ్నం ఉత్సవమూర్తికి పద్మసరోవరంలోని నీరాడమండపంలో అభిషేకం జరిగింది.శుక్రవారం జరిగే గరుడవాహనసేవతో అమ్మవారి తెప్పోత్సవాలు పరిసమాప్తం కానున్నాయి. డిప్యూటీ ఈవో గోవిందరాజన్,ఏఈవో రమేష్, అర్చకులు శ్రీనివాసాచార్యులు, బాబుస్వామి, మణికంఠస్వామి, సూపరింటెండెంట్లు మధు, శేషగిరి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, గణేష్, సుభాస్కర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తిరుచానూరులో వేడుకగా గంగజాతర



తిరుచానూరు, జూన్ 19 : తిరుచానూరులో గంగమ్మ జాతర బుధవారం వైభవంగా జరిగింది. చౌక్కాలవమ్మ ఆలయం వద్ద గ్రామస్థులు పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి సుధారెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. చిత్తూరు టీడీపీ పార్లమెంటు అధ్యక్షులు సీఆర్ రాజన్,టీడీపీ నేతలు కిషోర్‌రెడ్డి,ఈశ్వర్ రెడ్డి, మునిరత్నం రెడ్డి, మధుశేఖర్, సాయి రాయల్, వాసు, సాల్మన్‌రాజు, హరేరామ్, పుట్టా రాజేంద్రరాయల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి


విద్యార్థులకు కిట్లు అందజేస్తున్న పులివర్తి నాని

రామచంద్రాపురం, జూన్ 19: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగ్గా పని చేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులను ఎమ్మెల్యే పులివర్తి నాని కోరారు. కమ్మకండ్రిగ ఉన్నత పాఠశాలలో బుధవారం స్టూడెంట్స్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. హెచ్ఎం వాగ్దేవి కోరిక మేరకు ల్యాబ్, క్రీడా పరికరాలను వారంలోపు సొంత నిధులతో అందిస్తామన్నారు. వేదాంతపురం బైపాస్‌రోడ్డు నుంచి రాయలచెరువుపేట వరకు డబుల్‌రోడ్డు వేయిస్తామన్నారు.గత ఏడాది టెన్త్‌లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మచ్చా మోహన్‌బాబు నాయుడు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి, డీవైఈవో బాలాజీ, ఎంఈవో మార్కొండేయ నాయుడు, టీడీపీ జిల్లా నాయకులు చిన్నబాబు, కేశవులు నాయుడు, ఉమాపతి నాయుడు, జేడీ జగన్, బాబుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ విధానాల పరిశీలన


ప్రకృతి వ్యవసాయ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

తిరుపతి(కలెక్టరేట్), జూన్ 19: వేమూరంలోని దామా అయ్యప్ప నాయుడు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు. బుధవారం సెర్ప్ ఎల్‌హెచ్ రాష్ట్ర డైరెక్టర్ పద్మావతి, డీఆర్‌డీఏ పీడీ పద్మావతి ఈ పంట పొలాన్ని పరిశీలించారు. వర్మి కంపోస్టు తయారీ, పట్టు పరిశ్రమ, మామిడి వంటి విధానాలపై అవలంబిస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాల గురించి రైతును అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు మేనేజరు శ్రీనివాస్, తిరుపతి క్లస్టర్ ఏరియా కోఆర్డినేటర్ ధనంజయరెడ్డి, అధికారులు ఆదినారాయణ, సింగన్న, శేఖర్, పరశురాంరెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి అర్బన్, జూన్ 19: తిరుపతి కేంద్రంగా భారత, ఆంధ్ర పర్యాటక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ, అప్లైడ్ న్యూట్రీషియన్ కోర్సులకు దరఖాసులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.రమణప్రసాద్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్, డిగ్రీ పాస్ లేక ఫెయిల్ అయిన విద్యార్థులకు ఇది మంచి అవకాశమన్నారు. కోర్సు పూర్తయ్యాక ఏపీ రాష్ట్ర పర్యాటకశాఖ హోటళ్లు, ప్రముఖ స్టార్‌హోటళ్లలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఎంపికైనవారికి హాస్టల్స్ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. ఈనెల 30వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. మరిన్ని వివరాలకు 9701343846, 9100558006, 9700440604 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

గౌరవ వేతనం ఇప్పించండి

తిరుపతి(కలెక్టరేట్), జూన్ 19: గౌరవ వేతనం ఇప్పించాలని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగ సంఘాల నేతలు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను కోరారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ బీఎల్వోలు మూడేళ్లుగా పనిచేసినా ఎలాంటి గౌరవ వేతనం అందుకోలేదన్నారు. ఎన్నికలకు కూడా భత్యం చెల్లించలేదన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగసంఘ నాయకులు నజ్మ, వెంకటకిషోర్, శ్రీనివాసన్ శర్మ, గోపి, హర్ష, హేమావతి, రెడ్డెమ్మ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే నాని


మామండూరు వద్ద జరిగిన జరిగిన రోడ్డు ప్రమాదం వద్ద ఎమ్మెల్యే నాని

చంద్రగిరి, జూన్ 19: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని తన వాహనంలో ఆస్పత్రికి తరలించబోయి ఎమ్మెల్యే పులివర్తి నాని మానవత్వం చాటుకున్నారు. చంద్రగిరి మండలం మామండూరు వద్ద బుధవారం టమోటాలను తీసుకెళ్తున్న వ్యాన్ టైర్ పంక్చరై బోల్తా పడింది.డ్రైవర్ వాహనంలో ఇరుక్కుపోయాడు. అదే సమయంలో పాకాల నుంచి వస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని వాహనాన్ని ఆపారు. వ్యాన్ డ్రైవర్‌ను సిబ్బంది చేత బయటకు తీయించారు. తన వాహనంలోనే ఆస్పత్రికి తరలించాలని సిబ్బందికి సూచించారు. అయితే ఆలోపు హైవే అంబులెన్స్ రావడంతో క్షతగాత్రుడు రజనీని చంద్రగిరి ఆస్పత్రికి తరలించారు.

వైభవంగా గంగ జాతర



రామచంద్రాపురం, జూన్ 19: సొరకాయలపాళెం, తిమ్మరాజుపల్లి, నెత్తకుప్పం దళితవాడ గ్రామాల్లో బుధవారం గంగ జాతర జరిగింది. బుధవారం వేకువజామున అమ్మవారిని మట్టితో తయారు చేసి అలంకరించి మేళతాళాల నడుమ వీధుల్లో ఊరేగించారు. వేటపొంగళ్లపెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని నడివీధిలో కొలువు దీర్చి గ్రామ బలి నిర్వహించారు. సొరకాయలపాళెం గంగమ్మకు ఎమ్మెల్యే నాని సతీమణి సుధారెడ్డి సారె సమర్పించారు. టీడీపీ మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి, జనార్దన చౌదరి, ఉమాపతి నాయుడు, నీలకంఠ చౌదరి, సుబ్రహ్మణ్యం యాదవ్ ఉన్నారు.

డిప్యూటీ సీఎంను కలిసిన ఎమ్మెల్యే ఆరణి



తిరుపతి అర్బన్, జూన్ 19: డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన పవన్‌కల్యాణ్‌ను బుధవారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో మ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఆయన తనయుడు మదన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు అభినందనలు తెలియజేశారు. శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

అనిత సారథ్యంలో మహిళలకు భద్రత

తిరుపతి(వైద్యం), జూన్ 19 : మహిళా రక్షణ చట్టాలపై అవగాహన నేతకు హోం శాఖ బాధ్యతలు అప్పగించడం హర్షణీయమని టీడీపీ మహిళా నేతలు రేవతి, లతా, నీలిమ అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వీరు బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. హోం శాఖ వంగలపూడి అనితకు గతంలో కీలక పదవుల్లో పనిచేసిన అనుభవం ఉందన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో సమర్థంగా వ్యవహరిస్తారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో దిశ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేసినా ఏ ఒక్క మహిళలకూ న్యాయం జరగలేదన్నారు. టీడీపీ మహిళా నేతలు అనిత, హేమ, వసంత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

నారాయణ విద్యాసంస్థల విజయోత్సవ ర్యాలీ



తిరుపతి(విద్య), జూన్ 19: ఐఐటీ, జేఈఈ, నీట్ ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించినందుకు ఆ విద్యా సంస్థల విద్యార్థులు బుధవారం నగరంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఎంఆర్‌పల్లి నుంచి గాంధీరోడ్డు, భవానీ నగర్ సర్కిల్, అన్నారావు సర్కిల్ మీదుగా ర్యాలీ సాగింది. విద్యాసంస్థల డీజీఎం కొండలరావు, డీన్లు, ప్రిన్సిపాళ్లు, ఏజీఎం, అధ్యాపకులు, ర్యాంకులు సాధించిన విద్యార్థులు పాల్గొన్నారు.

విశ్వశాంతి యాత్ర సారథికి సత్కారం


విశ్వప్రకాష్ సుమన్

తిరుపతి (కల్చరల్) జూన్ 19: విశ్వశాంతి యాత్రకు నాయకత్వం వహిస్తున్న రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-3191 జోన్ గవర్నర్ డాక్టర్ విశ్వప్రకాష్ సుమన్‌కు బుధవారం రోటరీ క్లబ్ తరుపున సత్కరించారు. నగరానికి చెందిన ప్రముఖ రోటేరియన్ డాక్టర్ మునస్వామి, డాక్టర్ సరయు, సోమ్ ప్రకాష్ తదితరులు అభినందనలు తెలిపారు.

శెట్టిపల్లి పరిధిలో భూవివాదం

మంగళం, జూన్ 19: శెట్టిపల్లి పంచాయతీ పరిధిలోని సర్వేనెంబరు 85లో భూవివాదం చోటు చేసుకుంది. 2013లో తాను 300 అంకణాలను కొన్నానని, కరెంటు బిల్లు కడుతున్నానని, ఇంటి పన్ను చెల్లిస్తున్నానని ఏఆర్ కానిస్టేబుల్ అప్పలనాయుడు చెబుతున్నారు. ఆ స్థలం తమదంటూ చంద్రగిరి మండలం తొండవాడకు చెందిన శరత్ బాబు, హేమచంద్ర మంగళవారం నిర్మాణాలు చేపట్టారు. ఈనేపథ్యంలో బుధవారం ఇరు వర్గాల వారు అలిపిరి పోలీస్‌స్టేషన్‌కు చేరారు. స్థల వివాదంపై ఐదు నెలల క్రితం అప్పటి సీఐ రామచంద్రారెడ్డి ఇరువర్గాలను పిలిచి రెవెన్యూ అధికారుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. అప్పటి వరకు స్థలంలోకి ఎవరూ వెళ్లనివ్వకూడదని రెవెన్యూ అధికారులను కోరినట్లు సీఐ రామారావు తెలిపారు. క్షేత్రస్థాయి రెవెన్యూ అధికారిని వివరణ కోరగా కట్టడాలను నిలిపివేశామన్నారు. ఈ స్థలం చెరువు పొరంబోకు సంబంధించిందన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వాణిజ్య పన్నులశాఖ చిత్తూరు డివిజన్ అధ్యక్షులు టి. పూర్ణం

స్వార్థపూరితంగానే కేఆర్ సూర్యనారాయణపై ఆరోపణలు

తిరుపతి(ఉపాధ్యాయనగర్), జూన్ 19: ఏపీ వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణపై కొందరు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని ఆ శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు స్పష్టం చేశారు. చిత్తూరు డివిజన్ వాణిజ్య పన్నులశాఖ సర్వీస్ అసోసియేషన్ సమావేశం బుధవారం తిరుపతి వాణిజ్యపన్నుల శాఖ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు పూర్ణం మాట్లాడుతూ... వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల ప్రయోజనాల కోసం సూర్యనారాయణ నిరంతరం పోరాడుతున్నారన్నారు. కొందరు ఆయనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, వాటిని తామందరం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శాఖ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు వైజేపీ ప్రసాద్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి కేఆర్. గిరిధర్, చిత్తూరు డివిజన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పీఐబీ ద్వారానే ప్రభుత్వ సమాచారం

అడిషనల్ డైరెక్టర్ జనరల్


సమాచార వివరాలను తెలియజేస్తున్నడైరెక్టర్ రాజేందర్ చౌదరి

తిరుపతి(ఆటోనగర్)జూన్19: ప్రభుత్వం నిర్వహించే వివిధ ప్రభుత్వ పథకాలను ప్రసారం చేయడానికి ఇకపై ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ద్వారా విడుదల చేయనున్నామని అడిషన్ డైరెక్టర్ జనరల్ రాజిందర్ చౌదరి తెలిపారు. రాస్ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఇంటర్ మీడియా పబ్లిసిటీ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే వివిధ కార్యక్రమాలను సమన్వయంతో మీడియాకు విడుదల చేయడం ద్వారా చిక్కులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చన్నారు.అందుకు మంచి పిఆర్ నెట్ వర్క్‌ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

యూజీసీ కేర్ జర్నల్స్‌పై వర్క్‌షాప్

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జూన్ 19: యూజీసీ కేర్ జర్నల్స్‌పై ఎస్వీయూలో బుధవారం వర్క్‌షాప్ నిర్వహించారు. పాపులేషన్ స్టడీస్, సోషల్ వర్క్, లైబ్రరీ సైన్స్ విభాగాలు సంయుక్తంగా కార్యక్రమాన్ని చేపట్టాయి. వర్క్‌షాప్‌ను వర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ పద్మనాభం ప్రారంభించారు.. లైబ్రరీ సైన్స్ ప్రొఫెసర్ ప్రశాంతకుమారి వైరాలజీ ప్రొఫెసర్ నరసింహ, ప్రొఫెసర్ చంద్రశేఖరయ్య, ప్రొఫెసర్ సాయిసుజాత, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

తిరుపతి(వైద్యం), జూన్ 19 : పాత మున్సిపల్ కార్యాలయ సమీపంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు యార్లపల్లి గోపి ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. మున్సిపల్ సర్కిల్లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఉపాధ్యక్షులు నాగరాజు, మున్వర్, నేతలు షేక్ జావేద్, శాంతి యాదవ్, తేజోవతి, సుప్రజా, వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

- స్థానిక సుబ్బారెడ్డినగర్‌లో పీసీసీ ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుక నిర్వహించారు. పార్టీ నేతలు శివశంకర్, గోపి, రాజు తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ పెండింగ్ సమస్యలను పరిష్కరించండి

తిరుపతి(కలెక్టరేట్), జూన్ 19: భూసేకరణకు సంబంధించి కోర్టులో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఆయన అధికారులతో సమీక్షించారు. ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ హైకోర్టులో కేసు నమోదు అయినపుడు, కౌంటర్ దాఖలు చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కాగా పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పే కార్యక్రమంపై కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి జూలై 11 వరకు గ్రామ వాలంటీర్లు, పేరెంట్స్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులు ఇంటింటికీ తిరిగి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.

ధర్మారెడ్డిపై విచారణ వేగవంతం చేయండి

బీజేపీ నేత నవీన్‌కుమార్‌రెడ్డి



తిరుపతి (జీవకోన), జూన్ 19: టీటీడీ పూర్వపు ఈవో ధర్మారెడ్డిపై విచారణ వేగవంతం చేయాలని బీజేపీ నాయకుడు నవీన్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సకలశాఖ అధిపతిగా టీటీడీలో పెత్తనం చెలాయించిన ధర్మారెడ్డి ప్రస్తుత ఈవో శ్యామలరావుకు బాధ్యతలు అపగించే సమయంలో ఫోటోలను మీడియాకు పంపవద్దని చెప్పడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. నిబంధల ప్రకారం ఆలయ మర్యాదల ప్రకారం మేల్‌చాట్ మర్యాద చేసి పంపడం ఆనవాయితీ అన్నారు. ధర్మారెడ్డి ఉద్యోగ విరమణ ఈ నెల 30 వరకు ఉన్న నేపథ్యంలో ఎవరికి తెలియకుండా ఆలయంలో మర్యాదలు చేయించుకుని అర్చకులు వేసిన మేల్‌చాట్ వస్త్రాన్ని భుజంపై వేసుకుని హుందాగా రాకుండా లారీలో సామాన్లు సర్దుకుని పలాయనం చిత్తగించడం శ్రీవారి లీల అన్నారు. మీడియా కన్ను తప్పించుకున్నా భగవంతుని కోర్టులో తప్పించుకోలేరన్నారు.

హోమ్ మంత్రి అనితకు సత్కారం


హోంమంత్రి అనితకు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేస్తున్న గుణశేఖర్‌నాయుడు తదితరులు

తిరుపతి (జీవకోన), జూన్ 19: రాష్ట్ర హోమ్‌మంత్రిగా అనిత బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుధవారం తిరుపతికి చెందిన టీడీపీ నాయకులు కలిశారు. శ్రీవారి శేషవస్త్రంతో ఆమెను సన్మానించారు. తీర్థప్రసాదాలు అందజేశారు. టీడీపీ పార్లమెంటరీ అధికార ప్రతినిధి, డాక్టర్ బీఎస్ సంజయ్, మాజీ టౌన్ ప్రధాన కార్యదర్శి తుమ్మల గుణశేఖర్ నాయుడు, కందేరి వెంకటేస్‌నాయుడు తదితరులు ఉన్నారు.

పశుసంచార అంబులెన్స్‌లో ఉద్యోగాలకు రేపు ఇంటర్వ్యూలు

తిరుపతి రూరల్, జూన్ 19: తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో పశు సంచార అంబులెన్స్ వాహనంలో ఖాళీ పోస్టులకు శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జోనల్ మేనేజర్ రామలింగేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. వెటర్నరీ డాక్టర్, పైలెట్, పారావెట్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. డాక్టర్ పోస్టుకు బీవీఎస్సీ, పారావెట్‌కి వెటర్నరీ డిప్లొమా, పైలెట్‌కి పదవతరగతి ఉత్తీర్ణతతోపాటు హెవీ లైసెన్స్ లేదా బ్యాడ్జి లైసెన్స్ కలిగి ఉన్నవారు అర్హులన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు శుక్రవారం ఎస్వీ వెటర్నరీ వర్సిటీ ప్రాంగణంలోని పశు సంవర్ధకశాఖ జేడీ కార్యాలయంలోని 1962 ఆఫీసులో సంప్రదించాలని కోరారు. వివరాలకు 7207702466, 9154970183 నంబర్లలో సంప్రదించాలన్నారు.

భగ్గుమంటున్న బియ్యం ధరలు

- 26 కిలోల బస్తా రూ.1,650-1,700 పలుకుతోంది
- త్వరలోనే రూ.2వేలకు చేరే అవకాశం ఉందన్న వ్యాపారులు



తిరుపతి(నేరవిభాగం), జూన్ 19: బియ్యం ధరలు భగ్గుమంటున్నాయి. రెండు నెలల కిందట 26కిలోల బస్తా బియ్యం రూ.1450 నుంచి రూ.1,500 పలికింది. ప్రస్తుతం రూ.1,650 నుంచి రూ.1,700 వరకు పెరిగింది. ఈ ధరలు చూసి సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండు నెలల్లో రూ.200 వరకు పెరగడం పదేళ్లలో తానెప్పుడూ చూడలేదని మనోహర్ అనే వ్యాపారి చెప్పారు. బియ్యం వివిధ రకాల బ్రాండ్లతో మార్కెట్‌లోకి వస్తున్నాయి. హోల్‌సేల్ దుకాణంలో అయితే బస్తాపై రూ.50 తక్కువగా వుంది. రీటైల్ దుకాణంలో 26 కిలోల బస్తా రూ.1,650వరకు పలుకుతోంది. ఇదే బియ్యం రానున్న నెల, రెండు నెలల్లో రూ.2,000కి చేరే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. నాలుగు నెలల కిందట కూడా బియ్యం ధరలు పెరిగినప్పుడు రైతు బజార్లు, ఇతర ప్రాంతాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి.. తగ్గింపు ధరలకు అధికారులు అమ్మకాలు చేయించారు. ఇపుడు కూడా అటువంటి ప్రయత్నం చేసి, ధరలను నియంత్రించాలని జనం కోరుతున్నారు.

పట్టించుకోని పౌరసరఫరాల శాఖ

ఆరేడు నెలలుగా బియ్యం, కూరగాయలు, పప్పుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నా నియంత్రించాల్సిన పౌర సరఫరాల శాఖ అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణంగా నెలకు 10 షాపులు తనిఖీ చేసి ప్రభుత్వానికి నివేదికలు అందజేయాలి. కానీ తనిఖీలు చేయకుండానే నివేదికలు సమర్పిస్తున్నారన్న విమర్శలున్నాయి.

పిల్లలను బడికి పంపించండి

తిరుపతి(విద్య), జూన్ 19ః పిల్లలందరినీ తప్పనిసరిగా స్కూలుకు పంపించాలని ఎల్బీ నగర్, సీతమ్మ నగర్, ఎస్వీనగర్ వాసులకు ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు. బడి మానేసిన పిల్లలను తిరిగి బడిబాట పట్టించాలనే సమగ్ర శిక్ష ఉత్తర్వుల మేరకు ఉపాధ్యాయులు బుధవారం ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, సీఆర్ఎం సరిత, టి. నవీన్ కుమార్, సాయి ప్రసన్న, తేజ పాల్గొన్నారు.

వైసీపీ ఓటమికి కారణం జగనే : భానుప్రకాష్‌రెడ్డి



తిరుపతి(వైద్యం), జూన్ 19 : పవర్తన, పనితీరు నచ్చకే జగన్‌ను ప్రజలు ఓడించారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి వైసీపీ అధినేత జగన్‌కు హితవు పలికారు. ఓటమికి నూరు శాతం నువ్వే కారణం జగన్ అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఈవీఎంలతోనే విజయం సాధించిన జగన్ ఇప్పుడు ఓటమిని తట్టుకోలేక అనుమానాలు ఉన్నాయనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అక్రమాలు, దౌర్జన్యాలతోనే ఐదేళ్లు గడిపేసి, ప్రజలను గాలికి వదిలేసిన జగన్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. ప్రజాతీర్పును వ్యతిరేకిస్తూ తప్పుడు ఆరోపణలు చేయడాన్ని జగన్ మానుకోవాలన్నారు. ఈవీఎం ఎలా పనిచేస్తుందో ఆయన స్వయంగా డమ్మీ ఈవీఎం తీసుకువచ్చి చూపించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, నేతలు నరసింహయాదవ్, నందు తదితరులు పాల్గొన్నారు.

తిరువణ్ణామలైకి ప్రత్యేక బస్సులు

తిరుపతి(ఆర్టీసీ), జూన్ 19: పౌర్ణమి సందర్భంగా తిరువణ్ణామలైకి ప్రత్యేక బస్ సర్వీసులు నడపనున్నట్లు ఆర్టీసీ సీబీఎస్ ఏటీఎం డి.రామచంద్ర నాయుడు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 133 బస్సులు తిరుపతి మీదుగా ప్రయాణించేలా ఏర్పాట్లు చేశామన్నారు. రిజర్వేషన్, కరెంట్ బుకింగ్ సదుపాయం కల్పించామన్నారు. గురువారం సాయంత్రం 4 గంటలకు సీబీఎస్‌లోని 27, 28 ప్లాట్‌ఫారాల నుంచి బస్సులు ప్రారంభమవుతాయన్నారు. శనివారం వేకువజామున 4గంటల వరకూ నిరంతరాయంగా ఏసీ, నాన్ ఏసీ సర్వీసులు కొనసాగుతాయన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో జరిమానా

తిరుపతి(లీగల్), జూన్ 19: తిరుపతిలో మద్యం తాగి వాహనాలు నడిపిన 16మందికి రూ. 10వేలు చొప్పున జరిమానా విధిస్తూ 4వ అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి గ్రంధి శ్రీనివాస్ బుధవారం తీర్పు చెప్పారు. వీరిని తిరుపతి ట్రాఫిక్ కానిస్టేబుల్ గిరిబాబు కోర్టులో హాజరు పరిచారు.

యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

తిరుపతి(వైద్యం), జూన్ 19 : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని టీడీపీ బీసీ నేత జగన్నాథం, పతంజలి యోగా సమితి సభ్యులు ప్రభాకర్ కోరారు. టీడీపీ, పతంజలి యోగా సమితి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ 21న స్థానిక కచ్చపి ఆడిటోరియంలో నిర్వహించే కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని కోరారు. యోగా గురువులు సోమేశ్వర్, దాము, సత్య, రాధిక, ఉమా తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి చిరుధాన్యాల మేళా

తిరుపతి(ఆటోనగర్)జూన్19: రాస్ ప్రధాన కార్యాలయంలో గురువారం నుంచి చిరుధాన్యాల సాగుపై అవగాహన సదస్సుతో పాటు మేళా నిర్వహించనున్నామని రాస్ కేవీకే సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు తెలిపారు. శాస్త్రవేత్తలు హాజరై అవగాహన కల్పిస్తారని చెప్పారు. ప్రజలు, రైతులు హాజరు కావాలన్నారు.

విద్యార్థినులకు కిట్ల పంపిణీ



చంద్రగిరి, జూన్ 19: చంద్రగిరిలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు బుధవారం ఎమ్మెల్యే పులివర్తి నాని స్టూడెంట్ కిట్లను పంపిణీ చేశారు. స్కూల్ ఆవరణలో మొక్కను నాటారు.నూతన ఎంపీడీవో కార్యాలయ భవన నిర్మాణం, జాతీయ రహదారి నుంచి శ్రీనివాస మంగాపురం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం, చంద్రగిరి స్మశాన వాటిక పనులు త్వరగా ప్రారంభిస్తామన్నారు. ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి, జడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి, డీవైఈవో బాలాజి, ఎంఈవోలు లలితకుమారి, భాస్కర్ బాబు, సర్పంచ్ రూపారామ్మూర్తి, టీడీపీ మండలాధ్యక్షుడు సుబ్రమణ్యంనాయుడు, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ ముడిపల్లి సురేష్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సింగు సుధా పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకి ఎన్జీవోల సన్మానం

ఎమ్మెల్యే పులివర్తి నానీని ఏపీఎన్జీవో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నైనారు వరప్రసాద్, సెక్రటరీ బాలాజీ,తిరుపతి మెడికల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ మోహన్, చిట్టిబాబు, పవన్‌కుమార్, రఘు తదితరులు సన్మానించారు.ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి టీడీపీ ప్రభుత్వం అండగా ఉండాలని కోరుకున్నారు.

పోలీస్ పికెట్ల కొనసాగింపు



జిల్లా పోలీసు అధికారులతో సమావేశమైన ఎస్పీ

తిరుపతి(నేరవిభాగం), జూన్ 19: జిల్లాలో రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్‌పై గట్టి నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ రూంలో బుధవారం సబ్ డివిజన్ అధికారులతో ఆయన నేర సమీక్షా నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు పికెట్లను కొనసాగించాలన్నారు. రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, పాత నేరస్థులపై నిరంతరం నిఘా ఉంచాన్నారు. అదనపు ఎస్పీలు వెంకట్రావు, కులశేఖర్, విమలకుమారి, రిజర్వు ఏఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీలు పాల్గొన్నారు. పోలీసు అతిథి గృహంలో సెంట్రల్ క్రైం పోలీసులతో కూడా ఎస్పీ సమీక్ష నిర్వహించారు. పదే, పదే నేరాలు చేస్తున్న వారిపై పీడీ యాక్టు నమోదు చేయాలని ఆదేశించారు. పోలీసు గ్రౌండులో డీఎస్పీ రమణకుమార్‌తో పాటు అదనపు ఎస్పీలతో ఎస్పీ సమీక్ష నిర్వహించారు. త్రిబుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అదనంగా 20 మంది హోం గార్డులను నియమిస్తున్నట్లు చెప్పారు.

మాజీ ఎమ్మెల్యే ఇంటికి మంత్రి రవీంద్ర



మంత్రి రవీంద్రకు టీడీపీ నాయకుల స్వాగతం

తిరుపతి(ఆటోనగర్)/తిరుమల, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): గనుల మంత్రి కొల్లు రవీంద్ర బుధవారం రాత్రి శ్రీవారి దర్శనార్థం తిరుమల చేరుకున్నారు. అంతకుముందు తిరుపతి విమానాశ్రయంలో ఆయనకు కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ శ్రీవారి పటం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.ఎస్వీఎం శ్రీధర్,సుబ్రమణ్యం యాదవ్,జగన్నాథం, నాగప్రతాప్,సదాశివం తదితరులు పాల్గొన్నారు.అనంతరం మంత్రి రవీంద్ర తిరుపతిలోని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఇంటికి చేరుకోగా సాదరస్వాగతం లభించింది.సుగుణమ్మతో పాటు మాజీ మంత్రి పరసారత్నం, టీడీపీ నేతలు దంపూరి భాస్కర్, బుల్లెట్ రమణ, జగన్నాథం తదితరులు స్వాగతం పలికారు. అనంతరం రవీంద్ర తిరుమలకు వెళ్లారు. శ్రీకృష్ణ అతిథిగృహం వద్ద టీటీడీ రిసెప్షన్ అధికారులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి బస, దర్శన ఏర్పాట్లు చేశారు. మంత్రి గురువారం ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు.

విలువ ఆధారిత ఉత్పత్తులతో ఆదాయం

తిరుపతి రూరల్, జూన్ 19: విలువ ఆధారిత మాంస ఉత్పత్తుల తయారీ ద్వారా రైతులు, గ్రామీణ మహిళలు ఆదాయాన్ని పెంచుకోవచ్చని ఎస్వీ వెటర్నరీ వర్సిటీ వెటర్నరీ సైన్స్ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ కె.వీరబ్రహ్మయ్య పేర్కొన్నారు. పశు ఉత్పత్తుల సాంకేతిక శాస్త్ర విభాగంలో(ఎల్‌పీటీ) వ్యవసాయ పరిశోధనామండలి, జాతీయ మాంస పరిశోధనాసంస్థ సహకారంతో విలువ చేకూరిత మాంస ఉత్పత్తుల తయారీ-మార్కెటింగ్ అనే అంశంపై బుధవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సీఎస్టీ రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, నిరుద్యోగ గ్రామీణ యువత హాజరయ్యారు. అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ జగపతిరామయ్య, ఎల్‌పీటీ హెడ్ డాక్టర్ జి.విజయభాస్కర్‌రెడ్డిలతో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డీన్ డాక్టర్ వీర బ్రహ్మయ్య శిక్షణా కరదీపికను ఆవిష్కరించారు. శిక్షణలో పాల్గొనవారికి సర్టిఫికెట్లు అందజేశారు.

మంత్రి కొల్లు రవీంద్రకు అభినందన



రవీంద్రతో దొడ్ల కరుణాకర్‌రెడ్డి

తిరుపతి రూరల్, జూన్ 19: తిరుపతిలో బుధవారం భూగర్భ గనులు, ఎక్సైజ్ శాఖామంత్రి కొల్లు రవీంద్రను తుమ్మలగుంటకు చెందిన టీడీపీ జిల్లా ప్రచారకార్యదర్శి దొడ్ల కరుణాకర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువాతో సత్కరించారు. నాయకులు రేవంత్, రత్నం, రాజు, శీను, మునికృష్ణారెడ్డి, దాము, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి సన్నిధిలో అక్టోపస్ ఐజీ



తిరుమల, జూన్19(ఆంధ్రజ్యోతి): అక్టోపస్ ఐజీ శ్రీకాంత్ బుధవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో ఆలయంలోకి వెళ్లి శ్రీవారిని దర్శించుకున్న ఆయనకు అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించారు. లడ్డూప్రసాదాలు అందజేశారు.



అలరించిన సంకీర్తనా గానం

తిరుపతి (కల్చరల్) జూన్ 19: తిరుపతికి చెందిన పాస్ మనోవికాస్ సేవా సంస్థ, టీటీడీకి చెందిన అన్నమాచార్య ప్రాజక్టు కళాకారులు సప్తగిరి సంగీత సప్తాహం పేరుతో నిర్వహిస్తున్న సంగీతయజ్ఞం బుధవారం నాలుగవ రోజుకు చేరుకుంది. వేమన విజ్ఞాన కేంద్రంలో ఉదయం 7 గంటల నుంచి పలువురు గాత్ర విద్వాంసులు నిరంతరంగా పురందర దాసాది కన్నడ వాగ్గేయకారుల కీర్తనలు కృతులు ఆలపించారు. తిరుపతి భారతీయ విద్యాభవన్ విద్యార్థులు సంకీర్తనా గాన యజ్ఞంలో పాల్గొన్నారు. గురువారం ఉదయం నుంచి శుక్రవారం ఉదయం వరకు నిరంతరంగా భద్రాచల రామదాసు, తదితర వాగ్గేయకారుల కీర్తనలు, కృతులు ఆలపిస్తారని నిర్వాహకులు పున్నమరాజు మురళీకృష్ణ తెలిపారు.

విద్యతో పేదరికం దూరం



ఏర్పేడు, జూన్ 19: విద్యతో పేదరికాన్ని దూరం చేయవచ్చని ఎంఈవో ప్రేమలత అన్నారు. ఏర్పేడు మండలం అంజిమేడు పంచాయతీ పోతు మానుగుంట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు దాతలు అందజేసిన విద్యాసామగ్రి బుధవారం పంపిణీ చేశారు. సమ్‌దాసని ఫౌండేషన్ సభ్యులు, ప్రధానోపాధ్యాయుడు ఈశ్వరరావు, సీఆర్పీలు పాల్గొన్నారు.

సింహ, ముత్యపు పందిరి వాహనాలపై శ్రీనివాసుడు



వడమాలపేట, జూన్ 19: అప్పలాయగుంటలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి బుధవారం ఉదయం సింహ, రాత్రి ముత్యపు పందిరి వాహనాలపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు చేపట్టారు. ఉదయం స్వామివారు సర్వాభరణాలు ధరించి విశేష అలంకార భూషితుడై సింహ వాహనంపై నరసింహ స్వామి అలంకరణతో మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శన మిచ్చారు. అలసిన స్వామి వారికి, పద్మావతీ అండాల్ అమ్మవార్లకు స్నపన తిరుమంజనాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం భక్తుల గోవిందనామ స్మరణలు, అర్చకుల వేదమంత్రాల నడుమ ఊంజల్ సేవ నిర్వహించారు. రాత్రి ప్రసన్న వేంకటేశ్వరుడు ముత్యపు పందిరి వాహనంలో భోగ శ్రీనివాసమూర్తిగా ఆశీనుడై, సర్వాభరణాలను ధరించి విశేష అలంకరణతో మాడవీధుల్లో విహరించారు. భక్తులు నారికేల, కర్పూర నీరాజనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

చింతకాల్వలో ముగిసిన జాతర



నిమజ్జనానికి తరలుతున్న అమ్మవారు

వడమాలపేట, జూన్ 19: మండలంలోని మారుమూల గ్రామమైన చింతకాల్వలో రెండు రోజుల పాటు జరిగిన జాతర బుధవారం రాత్రి ముగిసింది. నడివీధిలో వెలసిన గంగమ్మకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారికి కుంబాలు వేసి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో 30 ఏళ్ల జరిగిన జాతరకు సమీప గ్రామాల నుంచి పెద్దంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. బాణసంచా పేలుళ్ల నడుమ అమ్మవారి ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు.

ప్రసన్న వేంకటేశ్వరుడి సేవలో భానుప్రకాష్



వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

వడమాలపేట, జూన్ 19: అప్పలాయగుంటలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామిని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అధికారులు, అర్చకులు తీర్థప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా భానుప్రకాష్ మాట్లాడుతూ నగరి నియోజకవర్గానికి ప్రసన్న వేంకటేశ్వర స్వామి కొలువైన అప్పలాయగుంట ముఖద్వారమని, ఆయన ఆశీస్సులతోనే విజయం సాధించానన్నారు. తన తండ్రి మాజీ మంత్రి గాలి ముద్దుకృష్ణమనాయుడు ఆలయాన్ని టీటీడీ పరిధిలోకి తేవడంతో అభివృద్ధి చెందుతోందని చెప్పారు. తనవంతుగా బాధ్యతతో భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా కోలా ఆనంద్ జన్మదిన వేడుకలు



కోలా ఆనంద్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

శ్రీకాళహస్తి,జూన్ 19: బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ముందస్తు జన్మదిన వేడుకలను పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. గురువారం ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పేదలకు అన్నదానాలు, విద్యార్థులకు విదాసామగ్రి పంపిణీ చేశారు. శ్రీకాళహస్తి మండలం అబ్బాబట్టపల్లి గిరిజన కాలనీ, పోలిలో బీజేపీ నాయకులు సత్య, కూనాటి నాగరాజు ఆధ్వర్యంలో కోలా ఆనంద్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు



పైప్‌లైన్‌ను ప్రారంభిస్తున్న గాలి జీవరత్నంనాయుడు

పుత్తూరు అర్బన్, జూన్ 19: మున్సిపల్ పరిధిలోని నెత్తం వద్ద తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేశారు. బుధవారం మున్సిపల్ టీడీపీ ఫ్లోర్ లీడర్ గాలి జీవరత్నంనాయుడు స్విచ్ ఆన్ చేసి పైప్‌లైన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు ద్వారా నెత్తం, నెత్తం దళితవాడకు తాగునీటి ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. ఎమ్మెల్యే భానుప్రకాష్ ఆదేశాల మేరకు నెత్తం వాసుల తాగునీటి కష్టాలు తీర్చేందుకు మున్సిపాలిటీ నిధుల నుంచి సుమారు రూ.1.5 లక్షలతో పైప్‌లైన్ ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించండి

నారాయణవనం, జూన్ 19: ఉద్యోగస్తులకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయూ) పుత్తూరు డివిజన్ సంఘ నాయకులు సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలాన్ని కోరారు. బుధవారం వారు ఎమ్మెల్యేను సమస్యను వివరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయలకు పుత్తూరు డిపో నుంచి సత్యవేడుకు ఉదయం 7.30 గంటల నుంచి 8 గంటల మధ్యలో ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పుత్తూరు ఆర్టీసీ డిపో అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాని సూచించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శులు సదాశివన్, జోగి గురుమూర్తి, నారాయణవనం మండల ప్రధాన కార్యదర్శి జానకీరామన్, సభ్యులు పాల్గొన్నారు.

మంత్రి కొల్లు రవీంద్రకు ఘన స్వాగతం

ఏర్పేడు, జూన్ 19: రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి రేణిగుంట విమానాశ్రయంలో బుధవారం సాయంత్రం స్వాగతం పలికారు. మంత్రి రవీంద్రను సన్మానించి ముక్కంటి ప్రసాదాలు అందజేశారు.


శ్రీ సి. దివాకర్ రెడ్డి
డాలర్స్ గ్రూప్, ఛైర్మన్
టి.డి.పి. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి
శ్రీ బొజ్జల సుధీర్ రెడ్డి
శాసనసభ్యులు, శ్రీకాళహస్తి
జన్మదిన శుభాకాంక్షలు
చిరునవ్వుకు చిరునామా,
మంచితనానికి మారుపేరు,
మమతానురాగాలకు నిలువెత్తు నిదర్శనం,
అనుకున్నది సాధించేతత్వం,
అందరినీ కలుపుకుపోయే వ్యక్తిత్వం, పదిమందికి
మంచి చేయాలనే మానవత్వంతో పరిమళిస్తున్న
మా శ్రేయోభిలాషి
శ్రీ కోలా ఆనంద్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు.
మీరు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో
శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని
ఆశీస్సులతో మరెన్నో జన్మదిన వేడుకలు
జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ...
శ్రీ కోలా ఆనంద్ కుమార్
బిజెపి రాష్ట్ర కార్యదర్శి,
భారతీయ జనతాపార్టీ కన్వీనర్, శ్రీకాళహస్తి
మాజీ ఛైర్మన్, శ్రీకాళహస్తీశ్వరసామి దేవస్థానం
మాదవ మహేష్
వినోద్ బాలాజి రాయల్
కోనేటి అయ్యప్ప ముదిరాజ్
చందు రాయల్
శ్రీధర్ రాయల్
చోటు
రవి రాయల్
గారపాటి క్రాంతి
కుమార్


జన్మదిన శుభాకాంక్షలు
నిగర్వి, నిరాడంబరులు,
నగరి నియోజకవర్గ ప్రజల ఆశాజ్యోతి
రాయలసీమ ముద్దుబిడ్డ ముద్దన్న కుమారుడు
నగరి నియోజకవర్గ శాసన సభ్యులు
శ్రీ గాలి భానుప్రకాష్ గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
శ్రీ గాలి భానుప్రకాష్ గారు
ఎమ్మెల్యే, నగరి
పి. చిట్టిబాబు
నగరి నియోజకవర్గం
తెలుగు యువత అధ్యక్షులు
కె.జె. రాము
నగరి
కె.జె. మురళి
నగరి
వంశీ రాజ్
నగరి


జన్మదిన శుభాకాంక్షలు
శ్రీకాళహస్తి జనం గెండె చప్పుడు ...
ఒక తరాన్ని తన నడత ప్రవర్తన రాజకీయంతో
తీవ్రంగా ప్రభావితం చేసిన యువ నాయకుడు,
తను సమాజం మీద, వ్యక్తుల మీద
వేసిన బలమైన ముద్రలు
ఎన్నటికీ చెరగనివి శాశ్వతమైనవి.
మూడు దశాబ్దాల రాజకీయ జీవితం ఇక
మహోజ్వలంగా సాగాలని ఆశిస్తూ ...
ఆత్మ బంధువు, మిత్రుడు
శ్రీ కోలా ఆనంద్ కు
జన్మదిన శుభాకాంక్షలు.
శ్రీ శ్రీనివాస రామానుజల వారి
దివ్యాశీస్సులతో
శ్రీ కోలా ఆనంద్ గారు
బిజెపి రాష్ట్ర కార్యదర్శి,
భారతీయ జనతాపార్టీ కన్వీనర్, శ్రీకాళహస్తి
మాజీ చైర్మన్, శ్రీకాళహస్తీశ్వరసామి దేవస్థానం
Sree Venkata Srinivasa Ramanujan Constructions - AMARAVATHI

ముక్కంటి హుండీ ఆదాయం రూ.1.70కోట్లు

శ్రీకాళహస్తి, జూన్ 19: శ్రీకాళహస్తీశ్వరాలయ హుండీ ఆదాయం రూ.1,70,18,522 వచ్చింది. ఆలయంలోని గురుదక్షిణామూర్తి సన్నిధి వద్ద ఈ హుండీ లెక్కింపు బుధవారం జరిగింది. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీల ద్వారా బంగారం 88 గ్రాములు, వెండి 579.400 కిలోలు, విదేశీ కరెన్సీ 108 వచ్చింది. మొత్తం 25 రోజుల్లో ఈ ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు వచ్చింది.

వేడుకగా పానగల్ గంగమ్మ జాతర



ప్రత్యేకాలంకారంలో పానగల్ గంగమ్మ

శ్రీకాళహస్తి, జూన్ 19: శ్రీకాళహస్తి పట్టణంలోని పానగల్ గంగమ్మ జాతర బుధవారం వేడుకగా జరిగింది. వేకువజామున అమ్మవారి ఉత్సవమూర్తిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయం వద్ద నుంచి జాతీయ రహదారిపై పట్టణ శివారులోని హౌసింగ్‌బోర్డు కాలనీ వరకు అమ్మవారి ఉత్సవమూర్తి ఊరేగింపు జరిగింది. 11గంటలకు అమ్మవారి ఉత్సవమూర్తి ఆలయం వద్ద కొలువుదీరారు. దారిపొడవునా భక్తులు కర్పూర నీరాజనాలు కొబ్బరికాయలు సమర్పించారు. పలువురు భక్తులు వేటలు, కోళ్ల బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. రాత్రి అమ్మవారి నిమ్మజ్జనంతో జాతర ప్రశాంతంగా ముగిసింది. కాగా పట్టణంలో బుధవారం మద్యం, మాంసం అమ్మకాలు జోరుగా సాగాయి.

ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తాం: ఆర్‌ఎం



డిపోలో గ్యారేజీను సందర్శిస్తున్న ఆర్‌ఎం

సత్యవేడు, జూన్ 19: ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించడమే ఆర్టీసీ లక్ష్యమని తిరుపతి రీజనల్ మేనేజర్ చెంగల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన సత్యవేడు డిపోను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జిల్లా పరిధిలో ఆదాయ పరంగా సత్యవేడు డిపో ఏడవ స్థానంలో ఉందన్నారు. ప్రసుతం డిపోలో 48 సర్వీసులు, రోజుకు 19045 కిలో మీటర్లు నడుస్తున్నాయని, వీటి ద్వారా రోజుకు రూ.8 లక్షల 50 వేల ఆదాయం వస్తున్నట్లు వివరించారు. సత్యవేడు నుంచి బెంగళూరుకు అదనంగా మరో సర్వీసు నడపనున్నట్లు తెలిపారు. అనంతరం డీఎం వెంకటరమణతో కలిసి గ్యారేజీను పరిశీలించారు. బస్సుల కండిషన్, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. డిపోకు చెందిన ఎన్‌ఎంయూఏ నాయకులు చెంచులయ్య, పార్థసారథి, వెంకటేశులు, శేఖర్, నరేష్ తదితరులు ఆర్‌ఎం చెంగల్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో తిరుపతి ట్రాఫిక్ మేనేజర్ మునిచంద్ర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సికిల్ సెల్ అనీమియాపై అప్రమత్తంగా ఉండాలి

సత్యవేడు, జూన్ 19: సికిల్ సెల్ అనీమియాపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని దాసుకుప్పం పీహెచ్‌సీ డాక్టర్ మురళీకృష్ణ పేర్కొన్నారు. సికిల్ సెల్ అనీమియా నివారణపై బుధవారం ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మురళీ కృష్ణ మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా వంశపారంపర్య వ్యాధుల్లో ఒకటని తెలిపారు. ముఖ్యంగా ఈ వ్యాధి ఎర్ర రక్తకణాలపై ప్రభావం చూపుతుందన్నారు. కంటి చూపు దెబ్బతినడంతో పాటు, పక్షపాతం వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఎర్రరక్త కణాలను ఉత్పత్తి చేయడానికి ఫోలిక్ యాసిడ్ అధికంగా ఉండే కూరగాయలు, తృణధాన్యాలు వంటి ఆహార పదార్థాలు అధికంగా తీసుకోవాలని, నీరు అధికంగా తాగాలని సూచించారు. వ్యాధి బారిన పడిన వారు వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో సుబ్రహ్మణ్యం, సిబ్బంది నాగజ్యోతి, భార్గవి, పార్వతి, వనజాక్షి, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

వరదయ్యపాళెం: స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో సికెల్ సెల్ అనీమియాపై బుధవారం అవగాహన కల్పించారు. వైద్యాధికారులు ఉదయ్‌కుమార్, ద్వైత మాట్లాడుతూ రక్తహీనత, కళ్లు పసుపురంగులో మారడటం, తీవ్రమైనసన ఒళ్లునొప్పులు, కీళ్ల నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసటగా ఉండటం సికెల్ సెల్ అనీమియా లక్షణాలు అని తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయితే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో మధుసూదన్ పాల్గొన్నారు.

గిరిజనులకు సికిల్ సెల్ అనీమియా పరీక్షలు

బుచ్చినాయుడుకండ్రిగ, జూన్ 19: మండల కేంద్రంలోని ఈబీసీ గిరిజన కాలనీలోని గిరిజనులకు సర్పంచు వెంకటమ్మ, ఉప సర్పంచు మునిరాజా, గ్రామ కార్యదర్శి ఇందిరమ్మ సికిల్ సెల్ అనీమియా నిర్ధారణ పరీక్షలు బుధవారం చేయించారు. సికిల్ సిల్ అనీమియా వల్ల రక్త ప్రసరణ తగ్గుతుందని, దీంతో స్ట్రోక్, కంటి సమస్యలు వస్తాయన్నారు.

క్రీడా మైదానంలో పిచ్చిమొక్కల తొలగింపు

శ్రీకాళహస్తి, జూన్ 19: శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్వీపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పిచ్చి మొక్కలు, ముళ్లకంపలను ఎక్స్‌కవేటర్ల సాయంతో తొలగించారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి
సత్యవేడు

జ్వరంతో విద్యార్థి మృతి



చరణ్‌కుమార్ (ఫైల్‌ఫొటో)

శ్రీకాళహస్తి, జూన్ 19: జ్వరంతో చరణ్‌కుమార్ అనే 6వ తరగతి విద్యార్థి మృతి చెందాడు. శ్రీకాళహస్తి మండలం ఎగువవీధి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ కథనం మేరకు... అదే గ్రామానికి చెందిన గురవారెడ్డి, మమత దంపతుల కుమారుడు చరణ్‌కుమార్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి చదువుతుండేవాడు. వారం రోజుల క్రితం టైఫాయిడ్ జ్వరం రావడంతో తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపాడు.

ప్రమాదంలో గాయపడిన యువకుడి మృతి

కేవీబీపురం, జూన్ 19: కేవీబీపురం సబ్‌స్టేషన్ వద్ద గత సోమవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో సాదిక్ అలీ తీవ్రంగా గాయపడడంతో తిరుపతి ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందినట్లు ఏఎస్‌ఐ లోకనాథం తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం చేయించి కుటుంబసభ్యులకు అప్పగించారు.

వైభవంగా ప్రదోష నంది సేవ



శ్రీకాళహస్తి, జూన్ 19: శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం త్రయోదశిని పురస్కరించుకుని వైభవంగా ప్రదోష నందిసేవ నిర్వహించారు. ముందుగా స్వామి అమ్మవార్లకు ఆలయ అలంకార మండపంలో పలు రకాల అభిషేకాలు చేసి విశేషంగా అలంకరించారు. దూపదీప నైవేద్యాలు సమర్పించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్ఛరణల మధ్య ప్రదోష నందిసేవ ఆలయ ప్రాకారంలో నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

గంగమ్మను దర్శించుకున్న ఆదిమూలం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

కేవీబీపురం, జూన్ 19: మండలంలోని సదాశివపురంలో బుధవారం జరిగిన గంగజాతరకు సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరంటీడీపీ మండల నాయకులతో సమావేశమయ్యారు. పూడి వంతెన, జయలక్ష్మీపురం వంతెన గురించి వివరించారు. త్వరలో పనులు చేపడుతామని ఎమ్మెల్యే తెలిపారు. ఆదిమూలంను నాయకులు సన్మానించారు. రామాంజులు నాయుడు, గోపీనాథరెడ్డి, మల్లికార్జునరెడ్డి, చలపతిరాజు, లక్ష్మీపతిరాజు, మోహన్, బాలాజీ, కేశవులునాయుడు, చెంగారెడ్డి, మణి పాల్గొన్నారు.

పార్కు ప్రారంభోత్సవానికి గ్రహణం వీడేనా?



సత్యవేడులో నిర్మించిన పార్కు

సత్యవేడు, జూన్ 19: సత్యవేడులో లక్షల రూపాయల ప్రజాధనంతో ఐదేళ్ల క్రితం నిర్మించిన పార్కును ఇప్పటికైనా ప్రారంభించి వినియోగంలోకి తీసుకురావాలని పట్టణం ప్రజలు కోరుతున్నారు. పట్టణంలోని సత్యవేడు - ఊత్తుకోట మార్గంలో నాలుగు దశాబ్దాల క్రితం ప్రజలకు ఆహ్లాదం అందించడానికి పార్కు నిర్మించారు. అనంతర కాలంలో పార్కు పక్కనే తెలుగు గంగ కాలువ నిర్మాణం జరగడంతో పార్కు శిథిలమయింది. అప్పటి నుంచి సత్యవేడులో పార్కును పునర్నిర్మించాలని ప్రజా ప్రతినిధులను పట్టణ వాసులు అభ్యర్థిస్తూ వచ్చారు. అయితే ప్రజల కోరిక నెరవేరలేదు. ఒక దశలో పార్కును పునర్నిర్మించేందుకు శ్రీసిటీ యాజమాన్యం ముందుకు వచ్చినా కొన్ని అనివార్య కారణాలతో కార్యరూపం దాల్చలేదు. అనంతరం 2018లో అప్పటి టీడీపీ హయాంలో పార్కు పునర్నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ పడింది. అప్పటి ఎమ్మెల్యే తలారి ఆదిత్య చొరవతో రూ.10 లక్షలు నరేగా నిధులను మంజూరు చేయించారు. ఈ నిధులతో శిథిలమైన పార్కు పక్కనే మరో కొత్త పార్కును నిర్మించారు. 2019లో పార్కు పనులు పూర్తికాగా ప్రారంభ సమయంలో ఎన్నిలు రావడంతో వాయిదా పడింది. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పార్కు గురించి పట్టించుకోలేదు. పట్టణ ప్రజలకు ఆహ్లాదం పంచడం కోసం నిర్మించిన ఈ పార్కు ఐదేళ్ళగా ప్రారంభం కాకపోవడంతో పార్కులోపల పిచ్చిచెట్లు మొలిచి పార్కు అంద విహీనంగా మారిపోయింది ప్రస్తుతం రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇప్పటికైనా పార్కును ప్రారంభిస్తారని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. అధికారులు స్పందించి పార్కును ప్రారంభించి వినియోగంలోకి తీసుకు రావాల్సిన అవసరం ఉంది.

సుస్థిర జీవనోపాధుల కల్పనే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎల్‌హెచ్ డైరెక్టర్ పద్మావతి

శ్రీకాళహస్తి, జూన్ 19: సుస్థిర జీవనోపాధుల కల్పనే లక్ష్యమని సెర్ప్ లైవ్లీహుడ్స్ డైరెక్టర్ పద్మావతి అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని వెలుగు కార్యాలయంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల ఏపీఎంలు, సీసీలతో డీఆర్‌డీఏ పీడీ ప్రభావతి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ ఎస్‌వీఈపీ రుణాలు వందశాతం రికవరీ చేసి ఆ మొత్తాలను మళ్లీ జీవనోపాధులకు రుణాలుగా ఇవ్వాలన్నారు. దీంతో పాటు పీఎంఈజీపీ, పీఎంఎఫ్‌ఎంఈ రుణాలు వివిధ వ్యాపారాలు చేపట్టడానికి, విస్తరించడానికి అర్హత, ఆసక్తి ఉన్న వారికి ఇప్పించాలన్నారు. స్త్రీనిధి, ఉన్నతి, బ్యాంకు రుణాలు తీసుకునే ప్రతి మహిళా సుస్థిర జీవనోపాధులు ఏర్పాటు చేసుకుని స్థిరమైన ఆదాయం పొందేలా అవగాహన కల్పించాలన్నారు. డీఆర్‌డీఏ పీడీ ప్రభావతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళలకు సుస్థిర జీవనోపాధులు కల్పనే లక్ష్యగా వెలుగు పథకాన్ని ప్రారంభించారన్నారు. ఎస్‌వీఈపీ జిల్లాలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మాత్రమే అమల్లో ఉందని, దీని ద్వారా సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డికి పేరు వచ్చేలా సిబ్బంది పని చేయాలన్నారు. కార్యక్రమంలో అధికారులు శ్రీనివాసులు, శేఖర్, హేమంత్ కుమార్, సింగన్న, ఆదినారాయణ, ధనంజయరెడ్డి, మునెయ్య, గురుమూర్తి, పళని, నరసింహులు, మోహన్‌రెడ్డి, వనజ, సీసీలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

వలంటీర్లను విధుల్లోకి తీసుకోండి



ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న వలంటీర్లు

శ్రీకాళహస్తి, జూన్ 19: గత పాలకుల ఒత్తిడి మేరకే రాజీనామాలు చేశామని.. తిరిగి తమను విధుల్లోకి తీసుకోవాలని వలంటీర్లు బుధవారం ఆర్డీవో రవిశంకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.5వేలు గౌరవ వేతనం తీసుకుంటూ పార్టీలకతీతంగా ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించామన్నారు. కొవిడ్ వంటి క్లిష్టపరిస్థితుల్లో కూడా తాము సేవ చేశామన్నారు. అయితే ఎన్నికల సమయంలో వైసీపీ నాయకులు బలవంతంగా తమ చేత రాజీనామాలు చేయించారన్నారు. అధికారులు సానుకూలంగా స్పందించి తమను విధుల్లోకి తీసుకోవాలని వలంటీర్లు విజ్ఞప్తి చేశారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చట్టవ్యతిరేకం

వరదయ్యపాళెం, జూన్ 19: బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టవ్యతిరేకమని డీఎస్పీ ఫైడేశ్వరరావు అన్నారు. బుధవారం వరదయ్యపాళెం మండలంలోని చిలమత్తూరు, మత్తేరిమిట్ట తదితర గ్రామాల్లో శ్రీసిటీ డీఎస్పీ ఫైడేశ్వరారవు, సీఐ భాస్కర్, ఎస్‌ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పేరుకుపోయిన వ్యర్థాలు, ఖాళీగాజు, ప్లాస్టిక్ సీసాలను తొలగించే పనుల చేపట్టారు. బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించడం వల్ల జరిగే అనర్థాలను వివరించారు.

నీటి వృథాను అరికట్టండి



శ్రీకాళహస్తి, జూన్ 19: శ్రీకాళహస్తి ప్రభుత్వాస్పత్రిలో నీటి వృథాను అరికట్టాలని రోగులు కోరుతున్నారు. ఆస్పత్రిలోని అటెండర్ వెయిటింగ్ హాల్ పక్కనే నీటి పైపులైను పగిలింది. నెలల తరబడి నీరు అక్కడ నిత్యం వృథాగా పోతోంది. సంబంధిత అధికారులు స్పందించి పైపునకు మరమ్మతులు చేపట్టి సమస్య సమస్యను పరిష్కరించాలని రోగులు కోరుతున్నారు.


రెడ్డివారి చక్రపాణిరెడ్డి
మాజీ ఛైర్మన్, శ్రీశైలం దేవస్థానం
డి.ఎస్.ఏలుమలై (అమ్ములు)
మాజీ ఎంపిపి, పుత్తూరు
ఎం.మురళీధర్ రెడ్డి
జెడ్.పి.టి.సి. వడమాలపేట
డి.లక్ష్మీపతి రాజు
తెలుగుదేశం పార్టీ నాయకులు
ఎం.రవిశేఖర్‌రాజు
మాజీ సర్పంచ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, తడుకు
సి.నారాయణబాబు
ఎస్వీయు పాలకమండలి సభ్యులు, డైరెక్టర్, వేదవ్యాస్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్,పుత్తూరు
HAPPY BIRTHDAY TO
SRI GALI BHANUPRAKASH GARU
నిరంతర ప్రజా సంక్షేమం కోసం పరితపిస్తూ, ప్రజల తరపున అనేక పోరాటాలు చేస్తూ ప్రజలతోనే నా జీవితం ప్రజలలోనే... నా జీవనం అని ముందుకు సాగుతున్న మన డైనమిక్ లీడర్ నగరి శాసనసభ్యులు
శ్రీ గాలి భానుప్రకాష్ గారికి జన్మదిన శుభాకాంక్షలు


HAPPY BIRTHDAY THE LEADER
జన్మదిన శుభాకాంక్షలు
నగరి నియోజకవర్గ శాసనసభ్యులు యువనాయకులు
శ్రీ గాలి భానుప్రకాష్ గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ గాలి భానుప్రకాష్ గారు
ఎమ్మెల్యే, నగరి
పట్టెం రమేష్ యాదవ్
కనంమిట్ట నగరి మునిసిపాలిటీ
పట్టెం సాయిక్రిష్ణ
కనంమిట్ట నగరి మునిసిపాలిటీ
పట్టెం మురళిక్రిష్ణ
కనంమిట్ట నగరి మునిసిపాలిటీ
శ్రీ మురళీకృష్ణ స్టోన్ క్రషర్స్ - కనంమిట్ట


జన్మదిన శుభాకాంక్షలు
నగరి నియోజకవర్గ శాసనసభ్యులు
గౌ॥ శ్రీ గాలి భానుప్రకాష్ గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
పాసం వెంకటేష్ (బొబ్బిలి)
సర్పంచ్, తడుకు
సి. కరుణాయాదవ్
మాజీ మండల పార్టీ అధ్యక్షులు పుత్తూరు రూరల్
గాలి గోపినాథ్
ఐ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి
డి.జి. ధనపాల్
రాష్ట్ర తెలుగు యువత మీడియా కోఆర్డినేటర్
గోపిరెడ్డి
టీడీపీ నాయకులు తడుకు
ఎస్.మోహన్ రాజు
మాజీ సర్పంచ్ కె.బి.ఆర్.పురం
గౌ॥ శ్రీ గాలి భానుప్రకాష్ గారు
నగరి నియోజకవర్గ శాసనసభ్యులు
అంకయ్య
బిల్డర్స్ & డెవలపర్స్
జయప్రకాష్
టీడీపీ నాయకులు, సి.ఎన్.కండ్రిగ
మధు
62వ బూత్ ఇన్‌చార్జ్
సింగరాజు సంతోష్
ఐటీడీపీ ఉపాధ్యక్షులు, నగరి
బి.మహేష్ బాబు
సివిల్ ఇంజనీర్ బెంగుళూరు
మహేష్
కె.బి.ఆర్.పురం

పుంగనూరులో కిలో టమోటా ధర రూ.66.70

పుంగనూరు, జూన్ 19: పుంగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం రైతులు విక్రయాలకు తీసుకువచ్చిన టమోటా ధరకు రెక్కలొచ్చాయి. మార్కెట్‌లో కిలో టమోటా ధర రూ.66.70 పలికింది. గతకొద్దిరోజులుగా వేసవి ఎండతో పంట దిగుబడి తగ్గడం వల్ల టమోటా ధరలు రోజూ రోజూకు పెరుగుతున్నాయి. మంగళవారం కిలో రూ. 60లకు కాగా బుధవారం రూ.66.70కు పెరిగింది. నాణ్యతను బట్టి రెండో రకం కిలో రూ. 62.70లు, మూడవ రకం కిలో రూ. 56.70 చొప్పున 291.82 మెట్రిక్ టన్నులు రైతుల నుంచి వ్యాపారస్తులు కొనుగోలు చేసి డిమాండ్ ఉన్న ప్రాంతాలకు తరలించారు.

పల్ప్ రకం కాయలను గుజ్జుపరిశ్రమలకే తరలించాలి



మార్కెట్ యార్డును సందర్శించిన సాగరిక

బంగారుపాళ్యం, జూన్ 19: మామిడి రైతులు పల్ప్ రకమైన తోతాపురిని గుజ్జు పరిశ్రమలకు నేరుగా తరలిస్తే టన్నుకు రూ.వెయ్యి నుంచి రూ.1500 వరకు అదనంగా పొందవచ్చని ఉద్యానశాఖ అధికారిణి సాగరిక అన్నారు. బుధవారం ఆమె స్థానిక మార్కెట్ యార్డును సందర్శించి, అక్కడి రైతులతో మాట్లాడుతూ పక్వానికి వచ్చిన తర్వాతనే మామిడికాయలను కోయాలన్నారు. అలా కోసిన వాటిని నేరుగా గుజ్జు పరిశ్రమలకు తరలించాలని సూచించారు.

వరసిద్ధుడి హుండీ ఆదాయం రూ.1.52 కోట్లు



హుండీ కానుకలు లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

ఐరాల(కాణిపాకం), జూన్ 19: కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.1,52,94,363 లభించినట్లు ఈవో వెంకటేశు వెల్లడించారు. ఆలయ ఆస్థాన మండపంలో బుధవారం హుండీ కానుకలను ఈవో పర్యవేక్షణలో లెక్కించారు. 80 గ్రాముల బంగారు, 3.150 కిలోల వెండి, 904 యూఎస్‌ఏ, 50 ఆస్ట్రేలియా, 25 సింగపూర్ డాలర్లు, 2 మలేషియా రింగిట్స్ లభించాయి. గో సంరక్షణ హుండీ ద్వారా రూ.10,376, నిత్యాన్నదాన సత్రం వద్ద ఏర్పాటు చేసిన హుండీ ద్వారా రూ.27,217 సమకూరాయి. 20 రోజులలో ఈ ఆదాయం సమకూరినట్లు ఈవో తెలిపారు. ఏఈవోలు రవీంద్రబాబు, ఎస్వీ కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, పర్యవేక్షకులు కోదండపాణి, శ్రీధర్‌బాబు, బాలరంగస్వామి, మల్లికార్జున పాల్గొన్నారు.

భార్యాభర్తలపై దాడి

● టీచరు సహా పలువురిపై కేసు

వెదురుకుప్పం, జూన్ 19: భార్యాభర్తలపై మారణాయుధాలతో దాడి చేసి, గాయపరిచిన ఘటన మండలంలో బుధవారం చోటుచేసుకుంది. బాధితురాలు శశికళ తెలిపిన వివరాల ప్రకారం.. వెదురుకుప్పం మండలం మాంబేడు గ్రామ పంచాయతీ దిగువ గెరిగిదొనకు చెందిన పి.రాజశేఖర్, శశికళ దంపతులపై ఆదివారం రాత్రి అదే పంచాయతీలోని ఎగువ గెరిగిదొనకు చెందిన ఆర్.హరికృష్ణ(టీచర్), అతని అనుచరులు పి.రాజేష్, సాయి, పుష్ప, వాసు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో రాజశేఖర్ దంపతులకు గాయాలయ్యాయి. వారు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, తమకు రక్షణ కల్పించాలని కోరారు. పోలీసులు సెక్షన్ 324, రెడ్ విత్ 34 ఐపీసీల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

పాతకక్షలతో దాడి

వెదురుకుప్పం: పాతకక్షల నేపథ్యంలో 16వ తేదీన తన భార్యాబిడ్డలపై కొందరు దాడి చేశారని ఎగువ గెరిగిదొనకు చెందిన పి.దేవరాజులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల మేరకు.. గ్రామానికి చెందిన హరికృష్ణతో దేవరాజులు భార్య ఆదిలక్ష్మికి పొలం వద్ద చిన్నపాటి గొడవ జరిగింది. గ్రామ పెద్దల జోక్యంతో సర్దుబాటైంది. దాన్ని మనసులో పెట్టుకున్న హరికృష్ణ, దిగువ గెరిగిదొనకు చెందిన అతని బంధువులు వాసు, పుష్ప, సాయి, రాజేష్ కలిసి ఆదిలక్ష్మి, ఆమె పిల్లలపై దాడి చేశారు. ఆదిలక్ష్మి గాయపడి తిరుపతిలో చికిత్స పొందుతోంది. దీనిపై హరికృష్ణ సహా అనుచరులపై 324, 34ఐపీసీ సెక్షన్లతో పోలీసులు కేసు నమోదు చేసి, విచారణ చేపట్టారు.

మామిడికి గిట్టుబాటు ధర కల్పించండి

చిత్తూరు సిటీ, జూన్ 19: మామిడికి గిట్టుబాటు ధర కల్పించాలని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు కోరారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఈ ఏడాది మామిడి దిగుబడి తగ్గిందన్నారు. రైతులకు అండగా నిలవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. తోతాపురి రకానికి టన్నుకు రూ.30 వేలు తగ్గకుండా రైతులకు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. కలెక్టర్ జిల్లాలోని గుజ్జు పరిశ్రమల యజమానులకు ఆదేశాలు జారీ చేసినా అమలుకు నోచుకోకపోవడమేమిటని ప్రశ్నించారు. యాజమాన్యాలు సహకరించి, అన్నదాతకు అండగా నిలవాలని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు.

తెప్పలపై సిరులతల్లి సాక్షాత్కారం



తిరుచానూరు, జూన్ 19 : తెప్పోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి మహాలక్ష్మి అలంకరణలో తిరుచానూరు పద్మావతీ దేవి తెప్పలపై విహరించి భక్తులకు అభయ ప్రదానం చేశారు.మధ్యాహ్నం ఉత్సవమూర్తికి పద్మసరోవరంలోని నీరాడమండపంలో అభిషేకం జరిగింది.శుక్రవారం జరిగే గరుడవాహనసేవతో అమ్మవారి తెప్పోత్సవాలు పరిసమాప్తం కానున్నాయి. డిప్యూటీ ఈవో గోవిందరాజన్,ఏఈవో రమేష్, అర్చకులు శ్రీనివాసాచార్యులు, బాబుస్వామి, మణికంఠస్వామి, సూపరింటెండెంట్లు మధు, శేషగిరి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, గణేష్, సుభాస్కర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే నాని



మామండూరు వద్ద జరిగిన జరిగిన రోడ్డు ప్రమాదం వద్ద ఎమ్మెల్యే నాని

చంద్రగిరి, జూన్ 19: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని తన వాహనంలో ఆస్పత్రికి తరలించబోయి ఎమ్మెల్యే పులివర్తి నాని మానవత్వం చాటుకున్నారు. చంద్రగిరి మండలం మామండూరు వద్ద బుధవారం టమోటాలను తీసుకెళ్తున్న వ్యాన్ టైర్ పంక్చరై బోల్తా పడింది.డ్రైవర్ వాహనంలో ఇరుక్కుపోయాడు. అదే సమయంలో పాకాల నుంచి వస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని వాహనాన్ని ఆపారు. వ్యాన్ డ్రైవర్‌ను సిబ్బంది చేత బయటకు తీయించారు. తన వాహనంలోనే ఆస్పత్రికి తరలించాలని సిబ్బందికి సూచించారు. అయితే ఆలోపు హైవే అంబులెన్స్ రావడంతో క్షతగాత్రుడు రజనీని చంద్రగిరి ఆస్పత్రికి తరలించారు.

మాజీ ఎమ్మెల్యే చెర నుంచి క్వారీకి విముక్తి

● ఎట్టకేలకు స్వాధీనం చేసుకున్న జనార్దన నాయుడు





మాదిగబండ సమీపంలోని క్వారీ - క్వారీలో నాలుగేళ్లుగా బండరాళ్లు తీసేయడంతో ఏర్పడిన గుంత

పలమనేరు, జూన్ 19: పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ చెరనుంచి క్వారీకి విముక్తి లభించింది. మాదిగబండ గ్రామసమీపంలోని తన క్వారీని జనార్దన నాయుడు స్వాధీనం చేసుకొన్నారు. వివరాలిలా ఉన్నాయి. శాంతిపురం మండలానికి చెందిన జనార్దన నాయుడు పలమనేరు మండలం మాదిగబండ వద్ద చిన్న క్వారీని కొన్నారు. దీని కోసం ప్రత్యేకంగా హెచ్‌లైన్ విద్యుత్ సరఫరా తీసుకున్నారు. క్వారీని కూడా విస్తరింపజేశారు. ఈ క్వారీలో వివిధ సైజుల్లో కంకరను తయారు చేసి రోడ్ల పనులకు, ఇళ్ల నిర్మాణాలకు సరఫరా చేస్తుండేవారు. అయితే 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. పలమనేరు ఎమ్మెల్యేగా వెంకటేగౌడ గెలుపొందారు. ఈ క్రమంలో ఆయన జనార్దన నాయుడి నుంచి క్వారీని లీజుకని తీసుకొన్నారు. తనకు లీజు సొమ్ము చెల్లించక పోవడంతో పాటు, తాను నెలసరి వాయిదాలతో కొన్న వాహనాలనూ వినియోగించుకొంటూ వాటికి ఈఎంఐలూ చెల్లించలేదని బాధితుడు చాలాసార్లు వాపోయారు. కాగా, తనకు చెల్లని చెక్కు ఇచ్చారంటూ కర్ణాటక రాష్ట్రం కేజీఎఫ్ కోర్టులో చెక్ బౌన్సు కేసు వేశారు. తనకు ఇవ్వాల్సిన లీజు డబ్బులు ఇప్పించాలని ఆయన వైసీపీ నేతల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండా పోయింది. తన క్వారీని వాడుకోవడంతో పాటు క్వారీకి సంబంధించిన విద్యుత్ ఛార్జీలు కూడా చెల్లించక పోవడంతో లక్షలాది రూపాయలు విద్యుత్ ఛార్జీలు పేరుకు పోయాయని, హెచ్‌టీ విద్యుత్ సరఫరా తీసుకొన్న తాను ఈ మొత్తాలను చెల్లించాల్సి వుంటుందని కావున తనకు న్యాయం చేయాలని కూడా రాష్ట్ర హైకోర్టులోనూ జనార్దన నాయుడు పిటిషన్ వేశారు. ఇంత తతంగం జరిగినా వెంకటేగౌడ తన క్వారీని విడిచి పెట్టలేదని బాధితుడు పేర్కొన్నారు. తన క్వారీ నుంచి రూ.వంద కోట్లకుపైగా జల్లి కొట్టి వివిధ సంస్థలకు, సొంత కాంట్రాక్టు పనులకు, జాతీయ రహదారి పనులకు తరలించి విక్రయించుకొన్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఇన్నాళ్లుగా ఆయన ఆవేదనను అధికారులూ పట్టించుకోలేదు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వారం కిందట తన క్వారీని జనార్దననాయుడు స్వాధీనం చేసుకొన్నారు. కాగా, విద్యుత్ బకాయిలు రూ.2లక్షలు మినహా మిగిలి మొత్తాన్ని ఇటీవల వెంకటేగౌడ క్లియర్ చేశారని జనార్దనాయుడితో పాటు విద్యుత్ అధికారులు తెలిపారు. మొత్తమ్మీద వెంకటేగౌడ చెర నుంచి క్వారీ సొంతదారు చేతికి వెళ్లింది.

ఫుడ్ పాయిజన్‌తో పలువురికి అస్వస్థత





పాలసముద్రం, జూన్ 19: ఫుడ్ పాయిజన్ కారణంగా పాలసముద్రానికి చెందిన వంద మందికిపైగా ఆస్పత్రి పాలయ్యారు. గ్రామస్తులు, వైద్యాధికారుల వివరాల మేరకు.. మంగళవారం గ్రామంలో గంగజాతర జరిగింది. అమ్మవారికి గ్రామస్తులు అంబలి సమర్పించారు. దాన్ని ప్రసాదంగా స్వీకరించారు. అదే సమయంలో అన్నదానంలో మాంసాహారం భుజించారు. బుధవారం ఉదయం నుంచి చాలామందికి వాంతులు, విరేచనాలు అయ్యాయి. మధ్యాహ్నానికి వందమందికి పైగా ఆస్పత్రి పాలయ్యారు. అంగన్‌వాడీ టీచర్ విజయకు అధికంగా విరేచనాలు కావడంతో చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తహసీల్దార్ సుబ్బలక్ష్మి, డి.టి మధుబాబు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సాగర్ గ్రామానికి చేరుకుని తాగునీటి నమూనాలను పరీక్షలకు పంపించారు. జాతరలో భుజించిన ఆహారం పాయిజన్ కావడం వల్లే ఇలా జరిగిందని ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. కాగా, తహసీల్దార్ చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

రెఫరల్ ఆస్పత్రిగా మార్చేశారు

అపోలో స్థాయిలో అందని వైద్యం ● చిత్తూరు ఆస్పత్రి నిర్వహణపై ఫిర్యాదులు వస్తున్నాయంటూ గురజాల ఆగ్రహం ● నెలరోజుల్లో సరిచేయాలంటూ ఆదేశం



క్యాజువాలిటీలో రోగితో మాట్లాడుతున్న గురజాల

చిత్తూరు రూరల్, జూన్ 19: చిత్తూరు ప్రభుత్వాస్పత్రి (అపోలో).. రెఫరల్ ఆస్పత్రిగా మారిందని రోగుల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు. బుధవారం ఆయన ఆకస్మికంగా ఆస్పత్రిని తనిఖీ చేశారు. చిన్న చిన్న రోగాలకు కూడా తిరుపతి, సీఎంసీ ఆస్పత్రులకు రెఫర్ చేసి చేతులు దులుపుకుంటున్నారని వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాగైతే జిల్లా ఆస్పత్రి ఎందుకని ప్రశ్నించారు. డబ్బుల్లేక ప్రభుత్వాస్పత్రికి వచ్చే పేదలకు.. మందులను బయటకు రాసిస్తే ఎలా కొనగలరని యాజమాన్యాన్ని ప్రశ్నించారు. క్యాజువాలిటీలో పీజీ విద్యార్థులతో అత్యవసర వైద్యం ఎలా చేయిస్తారని ప్రశ్నించారు. వారే నేర్చుకోవడానికి వస్తే వారి చేత పేదల ప్రాణాలు పెడుతున్నారా? అని ఆగ్రహించారు. ఆస్పత్రిలో రోగులకు ఇచ్చే భోజనం తింటే వాంతులు వస్తున్నాయని రోగులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఆ భోజనాన్ని ఆయన తనిఖీ చేశారు. రసానికి సాంబారుకు ఏం తేడా లేదని, అన్నం బాగాలేదని ఆగ్రహించారు. ఆస్పత్రిలోని అన్ని వార్డులను తనిఖీ చేసిన ఆయన రోగులతో మాట్లాడారు. వైద్య సేవలు ఎలా జరుగుతున్నాయని అడిగారు. చాలా వరకు మందులు, మాత్రలు బయట తీసుకుంటున్నామని చెప్పారు. బాత్ రూముల్లో నీళ్ల సక్రమంగా రావడం లేదని కొందరు ఫిర్యాదు చేశారు. చాలా వరకు రక్త పరీక్షలు, స్కానింగ్‌కూ ప్రైవేటుకు రాసిస్తున్నారని చెప్పారు.

నెలలో మార్పు కనిపించాలి

తాను నెల తర్వాత మళ్లీ వస్తానని, అప్పటికి మార్పు లేకుంటే నేరుగా సీఎం దృష్టికి తీసుకెళ్తానని యాజమాన్యాన్ని గురజాల హెచ్చరించారు. పేదలకు మెరుగైన వైద్యం అందుతుందనే ప్రభుత్వాస్పత్రిని అపోలోకు ఇచ్చారని గుర్తుచేశారు. ఇకపై మొత్తం మారాలని, లేకుంటే తాను మారుస్తానని తెలిపారు. ఆయన వెంట నగరపాలక కమిషనరు అరుణ, అపోలో హెడ్ నరేష్‌కుమార్ రెడ్డి, ఆర్‌ఎంవో సంధ్య తదితరులు ఉన్నారు.

అన్నప్రసాదంలో నాణ్యత పెంచండి



టీటీడీ అధికారులతో సమీక్షిస్తున్న ఈవో శ్యామలరావు

తిరుమల, జూన్19(ఆంధ్రజ్యోతి): భక్తులకు మరింత నాణ్యమైన, రుచికరమైన అన్నప్రసాదాలు అందించాలని టీటీడీ ఈవో శ్యామలరావు ఆదేశించారు. టీటీడీ అన్నప్రసాద విభాగ కార్యకలాపాలను బుధవారం ఆయన సమీక్షించారు. గోకులం విశ్రాంతి భవనంలో జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, అధికారులతో కలిసి అన్నప్రసాద విభాగంపై ఈవో సుదీర్ఘంగా సమీక్షించారు. తిరుమలలో వెంగమాంబ అన్నప్రసాద కాంప్లెక్స్, వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లోని అక్షయ కిచెన్, పీఏసీ2తో పాటు ఉద్యోగుల క్యాంటీన్, పద్మావతి అతిథిగృహం సహా తిరుమలలోని అన్నప్రసాదాలు తయారు చేసే ప్రదేశాలపై ఈవో సమీక్షించారు. పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేసి పాంచజన్యం వంటశాలను త్వరగా ప్రారంభించేలా చూడాలన్నారు. సగటున రోజుకు 1.75 లక్షల మంది అన్నప్రసాదాలు స్వీకరిస్తుండగా, తిరుపతిలో 17 వేలు, వారాంతాల్లో తిరుమలలో 1.95 లక్షలు, తిరుపతిలో 19 వేల మంది స్వీరిస్తున్నట్టు అధికారులు వివరించారు. మజ్జిగలో నాణ్యత పెంచాలని, వంట చేసే ఆవరణను పరిశుభ్రంగా, పొడిగా ఉంచాలని ఈవో సూచించారు. ఆహార పదార్థాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఫుడ్ క్వాలిటీ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు.రద్దీకి అనుగుణంగా సిబ్బందిని పెంచడంతో పాటు డిమాండ్‌కు దీటుగా దశాబ్దాల నాటి యంత్రాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. అన్నప్రసాదం నాణ్యతను పెంచేందుకు ఫుడ్ కన్సల్టెంట్‌ను నియమించడం వంటి అంశాల అమలుపై పక్కా ప్రణాళికతో ముందుకు రావాలని సంబంధిత అధికారులను ఈవో ఆదేశించారు. డిప్యూటీఈవో రాజేంద్ర, క్యాటరింగ్ స్పెషల్ ఆఫీసర్ జీఎల్ఎన్ శాస్త్రి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ పికెట్ల కొనసాగింపు : ఎస్పీ



జిల్లా పోలీసు అధికారులతో సమావేశమైన ఎస్పీ

తిరుపతి(నేరవిభాగం), జూన్ 19: జిల్లాలో రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్‌పై గట్టి నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ రూంలో బుధవారం సబ్ డివిజన్ అధికారులతో ఆయన నేర సమీక్షా నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు పికెట్లను కొనసాగించాలన్నారు. రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, పాత నేరస్థులపై నిరంతరం నిఘా ఉంచాన్నారు. అదనపు ఎస్పీలు వెంకట్రావు, కులశేఖర్, విమలకుమారి, రిజర్వు ఏఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీలు పాల్గొన్నారు. పోలీసు అతిథి గృహంలో సెంట్రల్ క్రైం పోలీసులతో కూడా ఎస్పీ సమీక్ష నిర్వహించారు. పదే, పదే నేరాలు చేస్తున్న వారిపై పీడీ యాక్టు నమోదు చేయాలని ఆదేశించారు. పోలీసు గ్రౌండులో డీఎస్పీ రమణకుమార్‌తో పాటు అదనపు ఎస్పీలతో ఎస్పీ సమీక్ష నిర్వహించారు. త్రిబుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అదనంగా 20 మంది హోం గార్డులను నియమిస్తున్నట్లు చెప్పారు.

పీలేరులో దారుణం

● అక్కకు వేధింపులు... ప్రశ్నించినందుకు తమ్ముడిపై వైసీపీ నాయకుల సామూహిక దాడి



తీవ్రంగా గాయపడ్డ వెంకట జ్ఞానేంద్ర

పీలేరు, జూన్ 19: పీలేరు పట్టణం కావలిపల్లెలో బుధవారం దారుణం జరిగింది. అక్కను వేధిస్తున్న వారిని ప్రశ్నించినందుకు ఓ వైసీపీ నాయకుల కుటుంబం సామూహికంగా తమ్ముడిపై కొడవలితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. పీలేరులో బుధవారం కలకలం సృష్టించిన ఈ సంఘటన పూర్వాపరాలిలా ఉన్నాయి. పీలేరు పట్టణం కావలిపల్లెలో టీడీపీ సానుభూతిపరుడైన టి.గవరయ్య రేషన్ షాప్ డీలర్‌గా జీవనం సాగిస్తున్నాడు. అతని మూడవ కుమార్తె తేజస్వి రేషన్ షాపులో తండ్రికి చేదోడు వాదోడుగా ఉండేది. కావలిపల్లెకు చెందిన వైసీపీ నాయకుడు, ఫీల్డ్ అసిస్టెంట్ అయిన బావాజీ రేషన్ షాపుకు వచ్చినప్పుడు తేజస్విని వేధిస్తుండేవాడు.

అప్పుడప్పుడు ఆమెకు అసభ్యకరమైన మెసేజ్‌లు పెట్టడమే కాకుండా వీధిలో ఎదురుపడినప్పుడల్లా తనను ప్రేమించమని వెంటపడేవాడు. దాదాపు రెండేళ్లుగా బావాజీ వేధింపులు కొనసాగుతుండగా ఆరు నెలల క్రితం ఆమె అతడి గురించి ఇంట్లోని వారికి తెలియజేసింది. దీంతో గవరయ్య, అతని కుటుంబసభ్యులు ఆ విషయాన్ని బావాజీ కుటుంబసభ్యులకు తెలియజేయడమే కాకుండా స్థానిక పెద్దమనుషుల సమక్షంలో పలుమార్లు పంచాయతీ కూడా చేశారు. పెద్దమనుషులు, కుటుంబసభ్యుల ముందు మిన్నకుండిపోయే బావాజీ ఆనక మళ్లీ ఆమె వెంటపడేవాడు. బావాజీ సోదరుడు షాకీర్ వైసీపీలో నాయకుడిగా ఉంటూ అన్నమయ్య జిల్లా టూరిజం శాఖ డైరెక్టర్‌గా పనిచేసేవాడు. బావాజీ మరో తమ్ముడు షబ్బీర్ వైసీపీ పీలేరు పట్టణ యువజన సంఘ అధ్యక్షుడిగా కొనసాగుతున్నాడు. అధికార పార్టీ నాయకులు కావడంతో అప్పట్లో వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని గవరయ్య తెలిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం బావాజీ తన కుమార్తెను వేధిస్తూ తనతో సహజీవనం చేయమని బహిరంగంగా పిలిచాడని, ఆ విషయం తెలిసి తాము మరోమారు అతని కుటుంబసభ్యులకు తెలియజేశామన్నాడు. బావాజీని అదుపులో పెట్టుకోవాల్సిన కుటుంబసభ్యులు అందుకు విరుద్ధంగా తమపై దాడికి యత్నించారని, దీంతో తాము బుధవారం ఉదయం పీలేరు పోలీసులను ఆశ్రయించామన్నారు. తాము లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని తెలిపినప్పటికీ పోలీసులు పట్టించుకోలేదని, వారిని పిలిపించి మాట్లాడతామని సమాధానం చెప్పి పంపేశారన్నారు. ఈ విషయం తెలుసుకున్న బావాజీ కుటుంబసభ్యులు బుధవారం సాయంత్రం తన కుమారుడిపై కొడవలితో దాడి చేశారని, తలపై గాయం కావడంతో అతను కింద పడిపోయాడన్నారు. అడ్డుకోబోయిన తనను, తన భార్యపై కూడా దాడి చేశారని, తాము అక్కడి నుంచి తప్పించుకుని చికిత్స కోసం పీలేరు ప్రభుత్వాసుపత్రికి చేరుకున్నామన్నారు. పోలీసులు తాము ఫిర్యాదు చేసినప్పుడు పట్టించుకుని ఉంటే దాడి జరిగేది కాదని గవరయ్య వాపోయాడు. విషయం తెలుసుకున్న టీడీపీ శ్రేణులు పెద్దఎత్తున ఆసుపత్రికి చేరుకుని గవరయ్య కుటుంబానికి సంఘీభావం తెలిపారు. విషయం తెలుసుకున్న పీలేరు అర్బన్ సీఐ మోహన్‌రెడ్డి, ఎస్ఐ నరసింహుడు హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని కేసు నమోదు చేశారు.

నేను బడికి పోతా.. పురోగతి ఏదీ?

అధికారుల ఉదాసీనత ● ఆరు రోజుల్లో బడిలో చేర్చింది ఒకరినే

చిత్తూరు (సెంట్రల్), జూన్ 19: బడిబయటి పిల్లల్ని బడిలో చేర్పించడంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'నేను బడికి పోతా' కార్యక్రమంపై సమగ్రశిక్ష అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. ఈనెల 13 నుంచి జూలై 12 వరకు కార్యక్రమం నిర్దేశించారు. కాగా 13 నుంచి 18వ తేదీ వరకు ఆరు రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. విద్యాశాఖలో ప్రధానమైన సమగ్రశిక్ష ద్వారా ఈ కార్యక్రమం జరగాల్సి ఉంది. విద్యాశాఖతో పాటు పంచాయతీరాజ్, కార్మికశాఖ, ఏటీడీఏ, ఏసీడీఎస్, ట్రైబల్, సోషల్, బీసీ, మైనారిటీ వెల్ఫేర్, మెప్మా, కేజీబీవీ శాఖలను సమన్వయం చేసుకుని 6-14 ఏళ్లలోపు బడిబయటి, బడిమానేసిన పిల్లల్ని బడిలో చేర్పించాల్సి ఉంది. ఈ విషయంలో సమగ్ర శిక్ష అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఈ ఆరు రోజుల స్పెషల్ డ్రైవ్‌లో పెనుమూరు, వెదురుకుప్పం మండలాల్లో ఒక్కొక్కరిని గుర్తించగా, వెదురుకుప్పంలోని పిల్లాడు మాత్రమే మంగళవారం బడిలో చేరాడు. ఇకనైనా అధికారులు స్పందించి జూలై 12వ తేది వరకు జరగనున్న నేను బడికి పోతా కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా చర్యలు చేపట్టాల్సి ఉంది.

హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి అర్బన్, జూన్ 19: తిరుపతి కేంద్రంగా భారత, ఆంధ్ర పర్యాటక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ, అప్లయిడ్ న్యూట్రీషియన్ కోర్సులకు దరఖాసులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.రమణప్రసాద్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్, డిగ్రీ పాస్ లేక ఫెయిల్ అయిన విద్యార్థులకు ఇది మంచి అవకాశమన్నారు.కోర్సుపూర్తయ్యాక ఏపీ రాష్ట్ర పర్యాటకశాఖ హోటళ్లు, ప్రముఖ స్టార్‌హోటళ్లలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఎంపికైనవారికి హాస్టల్స్ సదుపాయం కల్పిస్తున్నామన్నారు.ఈనెల 30వతేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.మరిన్ని వివరాలకు 9701343846, 9100558006, 9700440604 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

పీఐబీ ద్వారానే ప్రభుత్వ సమాచారం

తిరుపతి(ఆటోనగర్)జూన్19: ప్రభుత్వం నిర్వహించే వివిధ ప్రభుత్వ పథకాలను ప్రసారం చేయడానికి ఇకపై ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ద్వారా విడుదల చేయనున్నామని అడిషన్ డైరెక్టర్ జనరల్ రాజిందర్ చౌదరి తెలిపారు. రాస్ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఇంటర్ మీడియా పబ్లిసిటీ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే వివిధ కార్యక్రమాలను సమన్వయంతో మీడియాకు విడుదల చేయడం ద్వారా చిక్కులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చన్నారు. అందుకు మంచి పిఆర్ నెట్ వర్క్‌ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

భూసేకరణ పెండింగ్ సమస్యలను పరిష్కరించండి

తిరుపతి(కలెక్టకరేట్), జూన్ 19: భూసేకరణకు సంబంధించి కోర్టులో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఆయన అధికారులతో సమీక్షించారు. హైకోర్టులో కేసు నమోదు అయినపుడు, కౌంటర్ దాఖలు చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

శెట్టిపల్లి పరిధిలో భూవివాదం

మంగళం, జూన్ 19: శెట్టిపల్లి పంచాయతీ పరిధిలోని సర్వేనెంబరు 85లో భూవివాదం చోటు చేసుకుంది. 2013లో తాను 300 అంకణాలను కొన్నానని, కరెంటు బిల్లు కడుతున్నానని, ఇంటి పన్ను చెల్లిస్తున్నానని ఏఆర్ కానిస్టేబుల్ అప్పలనాయుడు చెబుతున్నారు. ఆ స్థలం తమదంటూ చంద్రగిరి మండలం తొండవాడకు చెందిన శరత్‌బాబు, హేమచంద్ర మంగళవారం నిర్మాణాలు చేపట్టారు. ఈనేపథ్యంలో బుధవారం ఇరు వర్గాల వారు అలిపిరి పోలీస్‌స్టేషన్‌కు చేరారు. స్థల వివాదంపై ఐదు నెలల క్రితం అప్పటి సీఐ రామచంద్రారెడ్డి ఇరువర్గాలను పిలిచి రెవెన్యూ అధికారుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. అప్పటి వరకు స్థలంలోకి ఎవరూ వెళ్లనివ్వకూడదని రెవెన్యూ అధికారులను కోరినట్లు సీఐ రామారావు తెలిపారు. క్షేత్రస్థాయి రెవెన్యూ అధికారిని వివరణ కోరగా కట్టడాలను నిలిపివేశామన్నారు. ఈ స్థలం చెరువు పోరంబోకు సంబంధించిందన్నారు.

పశుసంచార అంబులెన్స్‌లో ఉద్యోగాలకు రేపు ఇంటర్వ్యూలు

తిరుపతి రూరల్, జూన్ 19: తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో పశు సంచార అంబులెన్స్ వాహనంలో ఖాళీ పోస్టులకు శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జోనల్ మేనేజర్ రామలింగేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. వెటర్నరీ డాక్టర్, పైలెట్, పారావెట్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. డాక్టర్ పోస్టుకు బీవీఎస్సీ, పారావెట్‌కి వెటర్నరీ డిప్లొమా, పైలెట్‌కి టెన్త్ ఉత్తీర్ణతతో పాటు హెవీ లైసెన్స్ లేదా బ్యాడ్జి లైసెన్స్ కలిగి ఉన్నవారు అర్హులన్నారు. అభ్యర్థులు శుక్రవారం ఎస్వీ వెటర్నరీ వర్సిటీ ప్రాంగణంలోని పశు సంవర్థక శాఖ జేడీ కార్యాలయంలోని 1962 ఆఫీసులో సంప్రదించాలని కోరారు. వివరాలకు 7207702466, 9154970183 నంబర్లలో సంప్రదించాలన్నారు.